చంద్రన్న బీమా
కోటిన్నర అసంఘటిత కార్మికులకు రూ. 5 లక్షల బీమా పథకం

చంద్రన్న బీమా.. అందరికి ధీమా

- నమోదుకు మరోసారి అవకాశం
- క్షేత్రస్థాయి సర్వేకు యంత్రాంగం సిద్ధం
- జిల్లాలో మరో 2 లక్షల మందికి సభ్యత్వం

7లో

ఈనాడు
చిత్తూరు
ఆదివారం 20 ఆగస్టు 2017 16 పేజీలు

నేతల వర్గం.. అభివృద్ధికి పర్గం



దుర్గంధముఖిగా మారిన సువర్ణముఖి తీరాన ముక్కంటి ఆలయం

- నిధులున్నా.. పురోగతి శూన్యం
- సువర్ణముఖి దుర్గంధంపై ఏదీ శ్రద్ధ
- ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య సమన్వయ లోపం
- కాగితాల్లోనే 'అమృత్'



ఈ చిత్రంలో కన్పిస్తున్నది.. పురపాలక సంఘానికి సమీపంలోని రాజీవ్‌నగర్ కాలనీలోని చేతి బోరు. నీరు అడుగంటిపోవడంతో గంట సేపు కొడితే బిందె నిండని పరిస్థితి. అలాగని తాగునీటికి అవసరమైన నీటి నిల్వలు లేక కాదు. సరఫరా అయ్యే పైప్‌లైన్ల వ్యవస్థ సరిగా లేకపోవడమే. పుష్కలంగా నీళ్లున్నా.. అక్కడి ప్రజల కన్నీళ్లు తుడిచే వాళ్లు లేకుండా పోయారు. నాలుగేళ్ల కిందట శాశ్వత మంచినీటి పథకం ద్వారా చేసిన పనులు నాణ్యతగా లేకపోవడంతో అప్పుడే పైప్‌లైన్లు దుస్థితికి చేరాయి. వీటిని మార్పు చేసి తాగు నీటి సమస్య లేకుండా చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా రూ.4.2 కోట్లు కేటాయించింది. నిధులు మంజూరై నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు పనుల్లో ప్రగతి శూన్యమే. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

శైవారామంగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తి పట్టణాన్ని కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకంలో చేర్చింది. నిబంధనల ప్రకారం లక్షకు పైగా జనాభా కల్గిన పురపాలక సంఘాలు మాత్రమే. . అమృత్ పథకంలో చేర్చేందుకు అవకాశం ఉంది. ఇక్కడి పట్టణ జనాభా 80,067. అయినా ప్రముఖ పుణ్యక్షేత్రం కావడం, రోజూ కనీసం 30 వేల మందికి పైగా భక్తులు వచ్చి వెళ్లే అవకాశం ఉండటంతో పట్టణాన్ని పథకంలో చేర్పించారు. దీనికి సంబంధించి ప్రభుత్వం మూడు విభాగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు రూ.31.90 కోట్లు మంజూరు చేసింది. నిధులొచ్చి నెలలు గడుస్తున్నా.. ఇప్పటి వరకు టెండర్ల ప్రక్రియలోనే ఉండటం, అభివృద్ధి అంతా కాగితాలు, నమూనా చిత్రాల్లోనే చూపించడం గమనార్హం. కమిషనర్, ఇతర శాఖల మధ్య సమన్వయ, సహకారం ఉంటేనే ప్రగతి సాధ్యం. శ్రీకాళహస్తి పురపాలక సంఘ పరిధిలో ఇది పూర్తిగా కొరవడింది. పాలకులు పట్టించుకోకపోవడం, అధికారులు తమకెందుకులే అన్న

... మిగతా 7లో

నమో నారసింహం



తిరుపతి మహతి కళాక్షేత్రంలో శనివారం తిరుపతి భరత నృత్య కళానికేతన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నారసింహం భజేహం' నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది -న్యూస్‌టుడే, తిరుపతి(ఎస్వీయూ)

ఎంతో రుచి.. తినరా మైమరచి



'ఈనాడు' వసుంధర కుటుంబం, ప్రియా రైస్ రిచ్ ఆయిల్ సంయుక్త ఆధ్వర్యంలో చిత్తూరులో శనివారం వంటల తయారీ శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ప్రియా రైస్ రిచ్ సేల్స్ ఆఫీసర్లు అశోక్, మధు, వంటల తయారీ శిక్షకురాలు గీతిక

6లో..

ఘరానా ఏటీఎం దొంగ అరెస్ట్

2లో

5474 'నీరు-ప్రగతి' పనులు మంజూరు

6లో

'మట్టి' మాణిక్యం భవిత బంగారం

8లో

ఆహ్లాదం.. ఆతిథ్యం

- నగర పార్కుల్లో కొత్త విధానం
- ఫుడ్‌కోర్టులకు పచ్చజెండా
- అక్టోబరు నుంచి అమల్లోకి...

ఆహ్లాదం.. ఉల్లాసం.. కడుపు నిండేలా ఆతిథ్యం ఇచ్చేందుకు నగరపార్కులు సిద్ధమవుతున్నాయి. పార్కులకు వచ్చిన వారు అక్కడున్న ఏర్పాట్లు ఎలా ఉన్నాయో అధికారులకు తెలపొచ్చు.. వారు ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాన్ని తీసుకొని పార్కుల్లో తదుపరి చర్యలు చేపడతారు. అంతేకాదు... అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన ప్రజలతోనే కమిషనర్ స్థాయి అధికారులు నేరుగా మాట్లాడి... ఎక్కడ లోపాలున్నాయో తెలుసుకుంటారు. వాటిని సరిచేస్తారు. అతి త్వరలోనే నగరంలో కొత్త విధానం అమలులోకి రాబోతోంది. పార్కులకు వచ్చిన వారు కేవలం ఆహ్లాదం కోసమే కాకుండా ఆకలి తీర్చుకునేలా అక్కడే ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేసేందుకు నగరపాలక సంస్థ సిద్ధమవుతోంది.



తిరుపతిలోని ప్రకాశం పార్కు

3లో..

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... కుటుంబ శ్రేయస్సుకు గృహయజమాని చేయవలసిన దానాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబ ర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్‌తో.. (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-30: సండే సూపర్‌హిట్ సినిమా: లక్ష్యం (గోపీచంద్, అనుష్క).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: జయహో జానకీ నాయకా.. హీరో శ్రీనివాస్, హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిన సరదా సంగతులు... 11-00: స్పెషల్ మూవీ: ఇష్టం (చరణ్, శ్రేయ).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'రెండు రెళ్ళు ఆరు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ.6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- ★ డా.ఈటీవీ - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- ★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ.2:00)
- ★ ఆయుష్ (మ.2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: లేడీస్ డాక్టర్ (రాజేంద్రప్రసాద్, కీర్తన), 10-00: మార్నింగ్ షో: పవిత్రప్రేమ (సుధాకర్, జయమాలిని), మధ్యా హ్నం: 1-00: మాట్నీ: తొలివలపు (గోపీచంద్, స్నేహ), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: ఇండియన్ సోల్జర్ (అరుణ్ పాండ్యన్, వినీత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తజయదేవ (ఏఎన్నార్, భానుమతి), 10-00: అపురూపచిత్రాలు: నటసామ్రాట్ ఏఎన్నార్, కృష్ణకుమారి నటించిన కమనీయకుటుంబ కథా చిత్రం 'వాగ్దానం' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - గోధుమరవ్వ గారెలు & పచ్చిజొన్న ఓట్స్ టిక్కిస్, ఉ.8.00 : వంటచేయతరమా – బ్రెడ్ కబాబ్స్, ఉ.9.30: గోరుముద్దలు – మంగుళూర్ బన్స్, ఉ.11.00 : బాబాయ్ హోటల్ – సగ్గుబియ్యం పెరుగు వడలు & టొమాటో రోటి పచ్చడి, ఉ.11.30, రా.10:00: సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: ఇంటింటి నేస్తంలా వచ్చేస్తుంది మీ అతిథి, మ.1.30, రా.08.30: ప్రముఖ రెస్టారెంట్‌లో ఆహారవీధిలో, మ.2.00: చోటా చెఫ్ - ఎగ్ పకోడి, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - గుళ్ళ శనగపప్పు జంతికలు & అవల్ పుట్టు, మ.2.45: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ – తెరియాకు చికెన్, సా.5.00: స్నాక్స్ – టొమాటో పాస్తా, రా.7.00: మమ్మీస్ కిచెన్ – మ్యాకొరోని చీజీ బాల్స్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో – ఓట్స్ & వెజిటబుల్ బ్రాత్ & ఓట్స్ లీఫి ఆలూ పరోట, రా.10.15: చోటా చెఫ్ – ఎగ్ పకోడి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ చింతామణి గణేశ్ స్వామి ఆలయం, ఉజ్జయిని, మధ్యప్రదేశ్, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360⁰, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ వేంకటరమణ దేవస్థానం, మంజుగుని, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 20-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 అరసవెల్లి - డాక్యుమెంటరీ, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భావయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 భరతోత్సవం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వారఫలం, 09-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 వేదం.. జీవననాదం, 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: పూజ, **మధ్యాహ్నం:** 12-00 శ్రావణ లక్ష్మీ ఈవెంట్ రిపీట్, 03-00 సినిమా: పండగచేస్కో, **సాయంత్రం:** 06-00 సినిమా: విన్నర్, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 పెళ్లిపుస్తకం, 10-30 పోలీస్ డైరీ, 11-30 చిత్రపురి.

మా — ఉదయం: 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: 24, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: జనతా గ్యారేజ్, 03-00 సినిమా: సర్దార్ గబ్బర్‌సింగ్, **సాయంత్రం:** 06-00 62వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని — ఉదయం: 06-00 నిత్యారాధన, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: కితకితలు, 10-20 సినిమా: నరసింహ, **మధ్యాహ్నం:** 02-10 సినిమా : కరెంట్ తీగ, **సాయంత్రం:** 04-50 సినిమా: రేస్ గుర్రం, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: శ్రీఆంజనేయం.

HBO — ఉదయం: 06-00 ఆల్‌మోస్ట్ హీరోస్, 07-35 మిషన్: ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 09-49 కుంగ్ ఫూ పాండా , 11-25 స్పై కిడ్స్ 2 ఐస్ల్యాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 01-21 13 అవర్స్, **మధ్యాహ్నం:** 03-55 స్టార్ ట్రెక్ ఇన్‌టు డార్క్‌నెస్, **సాయంత్రం:** 06-17 ది డార్క్‌నైట్, **రాత్రి:** 09-00 పాన్, 11-00 ఘోస్ట్ రైడర్ : స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్

STAR MOVIES — ఉదయం: 06-15 బ్యాటిల్ ఎర్త్, 07-39 టామ్ యుమ్ గూంగ్ 2, 09-45 ది ఇన్‌క్రెడిబుల్స్, **మధ్యాహ్నం:** 12-04 ఐస్ ఏజ్: కొలిజన్ కోర్స్, 01-57 మేజ్ రన్నర్: ది స్కార్చ్ ట్రయల్స్, **సాయంత్రం:**04-36 హోమ్ ఎలోన్ 3, 06-51 కుంగ్ ఫూ హస్టిల్, **రాత్రి:** 09-00 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 11-59 పెర్సి జాక్సన్& ది ఒలంపియన్స్: ది లైటింగ్ థీఫ్.

WB — ఉదయం: 06-00 మార్స్ అటాక్, 07-35 లెతల్ వెపన్, 09-21 గ్రోన్ అప్స్, 11-03 మ్యాడ్ మ్యాక్స్ 2 : ది రోడ్ వారియర్, **మధ్యాహ్నం:** 12-40 బిసమ్‌బడి, 02-16 ఎంటరేజ్, 03-52 రెడ్ 2, **సాయంత్రం:** 05-49 సీడన్ రెక్స్, **రాత్రి:** 07-00 అరౌండ్ ది వరల్డ్ ఇన్ 90 డేస్, 09-00 మిస్టర్ గో, 11-18 స్ట్రీట్ ఫైటర్: ఏసియన్స్ ఫిస్ట్.

StarGOLD — ఉదయం: 06-45 జిడ్డి, 09-50 సింగం రిటర్న్స్, **మధ్యాహ్నం:** 12-55 ది ఘాజీ అటాక్, 03-35 షోలే, **రాత్రి:** 08-00 ధ్రువ, 11-20 దబంగ్.

పోలీస్‌స్టేషన్లో ఉంచి చిత్రహింసలు పెట్టారు..!

- ఒకటోపట్టణ పోలీసులపై బాధితుల ఆరోపణ
- అసత్య ప్రచారం చేస్తున్నారు: పోలీసులు

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : తమ సోదరుడు ఓ యువతిని తీసుకెళ్లాడని ఆరోపిస్తూ..తమను పోలీసులు స్టేషన్‌కు పిలిపించి చిత్రహింసలు పెట్టారని పట్టణంలోని విజయ్‌నగర్‌కాలనీకి చెందిన బాలిక, ఆమె సోదరి గీతాంజలి ఆరోపించారు. మాలమహానాడు, కులవివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో వారు శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడారు. తమ సోదరుడు సునీల్‌కుమార్ ఈ నెల 9వ తేదీన కళాశాల ఎస్సీ బాలికల వసతి గృహంలో ఉంటూ డిగ్రీ చదువుతున్న విద్యార్థిని (19)ని తీసుకెళ్లాడని, అతడి ఆచూకీ తెలపాలని తమను స్టేషన్‌కు పిలిపించారని వారు తెలిపారు. రెండు రోజుల పాటు స్టేషన్లో ఉంచి చిత్రహింసలు పెట్టారన్నారు. తమకు తెలియదని చెప్పినా వినిపించుకోకుండా కొట్టారని వారు ఆరోపించారు. ఒకటో పట్టణ ఎస్సై సుకుమార్, కానిస్టేబుల్ శశికళతోపాటు మరో కానిస్టేబుల్ తమను చిత్రహింసలకు గురి చేశారని వారు తెలిపారు. మాలమహానాడు రాష్ట్ర నాయకులు సుదర్శనం, కులవివక్ష పోరాట సమితి నాయకుడు శ్రీనివాసులు మాట్లాడుతూ.. విచారణ పేరుతో పోలీసులు మైనర్ బాలిక (16), ఆమె సోదరి గీతాంజలి (25)ను స్టేషన్‌కు తీసుకెళ్లి చిత్రహింసలకు గురి చేయడం దారుణమన్నారు. ఈ సంఘటనపై మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయనున్నామని వారు తెలిపారు. ఈ విషయమై ఒకటో పట్టణ సీఐ నిరంజన్‌కుమార్, ఎస్సై సుకుమార్‌లను వివరణ కోరగా.. ఈ నెల 9వ తేదీన పుంగనూరు మండలానికి చెందిన యువతిని వసతిగృహం నుంచి సునీల్‌కుమార్ తీసుకెళ్లిపోయాడని వార్డెన్ రమాదేవి ఫిర్యాదు చేశారన్నారు. దీంతో 10వ తేదీన విద్యార్థిని అదృశ్యంతో పాటు సునీల్‌కుమార్ తీసుకెళ్లినట్లు అనుమానం కేసు నమోదు చేశామన్నారు. ఆ తర్వాత సునీల్‌కుమార్, అతనితో వెళ్లిన విద్యార్థిని వివాహం చేసుకున్నట్లు వార్డెన్‌కు వాట్సాప్‌లో ఫొటోలు పెట్టారన్నారు. చరవాణి నంబర్లు ఆరా తీయగా.. పారిపోయిన జంటతో బాలిక, గీతాంజలితో తరచూ మాట్లాడుతున్నట్లు తేలిందన్నారు. దీంతో వారిని పిలిపించి విచారణ చేశామన్నారు. సాంకేతికపరమైన సాక్ష్యాలు ఉండటం వల్ల తప్పించుకునేందుకు సదరు బాలిక, గీతాంజలి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇందులో పోలీసుల తప్పు ఏమాత్రం లేదని వారు తెలిపారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరి మృతి

- అపస్మారక స్థితిలో ఇద్దరు
- మరొకరికి గాయాలు

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: చెన్నై - ముంబయి జాతీయ రహదారిలో ముత్తుకూరు క్రాస్ సమీపంలో శనివారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందగా ఇద్దరు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. మరొకరు గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. అమ్మరాజుపల్లెకు చెందిన మునిరత్నం (45) కుమార్తె సుప్రియతో ద్విచక్ర వాహనంపై పుంగనూరు నుంచి స్వగ్రామానికి వస్తుండగా పలమనేరు వైపు నుంచి పుంగనూరు వెళుతున్న ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో మునిరత్నం అక్కడికక్కడే మృతి చెందగా ఎదురుగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇరువురు తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. వీరి వివరాలు తెలియాల్సి ఉంది. పుంగనూరు ప్రభుత్వాసుపత్రిలో వీరికి చికిత్స అందిస్తున్నారు. మృతుడి కుమార్తె సుప్రియకు స్వల్ప గాయాలయ్యాయి. పెద్దపంజాణి నిలయాధికారి మహేంద్రబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



నిందితుడి వివరాలను వెల్లడిస్తున్న ఈస్ట్ డీఎస్పీ మునిరామయ్య, వెనుక ముసుగులో నిందితుడు

ఘరానా ఏటీఎం దొంగ అరెస్ట్

- రూ. 1.8 లక్షలు స్వాధీనం
- ఈస్ట్ డీఎస్పీ మునిరామయ్య వెల్లడి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: నగరంలోని ఏటీఎం వద్ద వృద్ధులను, నిరక్షరాస్యులను మోసగించి వారి ఏటీఎంలను చోరీచేసి నగదును కాజేసే ఘరానా దొంగను ఈస్ట్ సీఐ రామ్‌కిషోర్, ఎస్ఐ ఈశ్వరయ్య బృందం స్థానిక ఎయిర్‌బైపాస్ రోడ్డులోని ఏటీఎం వద్ద అరెస్ట్ చేసినట్లు ఈస్ట్ సబ్‌డివిజన్ డీఎస్పీ మునిరామయ్య తెలిపారు. ఈస్ట్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిందితుడి వివరాలను డీఎస్పీ వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం, కోలారు జిల్లా, మాలూరుకు చెందిన వి.తిమ్మరాయప్ప(32) కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ పూర్తిచేశాడు. చెడు అలవాట్లకు బానిసై సులభంగా నగదు సంపాదించేందుకు ఏటీఎంలను కేంద్రాలుగా మార్చుకున్నాడు. ఏటీఎం సెంటర్‌లకు వచ్చే వృద్ధులు, నిరక్షరాస్యులను మోసగించి ఏటీఎంపై స్క్రీన్‌పై వేలుఉంచి కొద్దిసేపు ఏటీఎం స్క్రీన్ పనిచేయకుండా చేసేవాడు. అంతకుముందే వారు పిన్‌నెంబరు ఎంటర్‌చేసి ఉండటంతో అక్కడకు చేరుకుని వారిని యాత్రికుల ముసుగులో ఏమార్చి కొంతసేపటికి వారిని బయటకు పంపి ఏటీఎం స్క్రీన్ ఓపెన్ కాగానే నగదు డ్రా చేసుకుని పరారయ్యేవాడు. ఇలా అతడు తిరుపతి నగరంలో 2016 మేలో ఎస్‌బీఐ ఏటీఎంలో ఓ వ్యక్తిని మోసగించి రూ.2.8లక్షలు, అదే ఏడాది ఆగస్టులో రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న ఏటీఎంలో రూ.59వేలు, 2017 జూన్‌లో రైల్వే రిజర్వేషన్ కౌంటర్ వద్ద మరమ్మతుల్లో ఉన్న ఇండియన్ బ్యాంక్ ఏటీఎం నుంచి రూ.10వేలు, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న అజంతా లాడ్జి కింద ఉన్న ఏటీఎంలో ఓ వ్యక్తిని మోసగించి రూ.15వేలు మొత్తం రూ.4.04లక్షలు చోరీ చేశాడు. ఆయా సంఘటనల్లో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాలుగు కేసులను నమోదు చేసిన ఈస్ట్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి అతడి వద్ద నుంచి రూ.1.8లక్షల నగదును, మూడు ఏటీఎం కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. అర్బన్ జిల్లా పరిధిలో ఏటీఎం మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా ప్రజలు ఊరికి వెళ్లే సమయంలో ఎల్‌హెచ్‌ఎంఎస్ ఆప్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

పట్టుగూళ్ల ధరలు

కనిష్టం	: 363.00
గరిష్టం	: 381.34
సగటు	: 376.67

టమోటా ధరలు

ఏ.గ్రేడ్	: 32.00-44.00
బి.గ్రేడ్	: 18.00-30.00

ఆహ్లాదం.. ఆతిథ్యం



ప్రకాశం పార్కు

✻ నగర పార్కుల్లో కొత్త విధానం ✻ ఫుడ్‌కోర్టులకు పచ్చజెండా ✻ అక్టోబరు నుంచి అమల్లోకి...

ఈనాడు, తిరుపతి

నగరంలోని ప్రకాశం పార్కుకు రోజూ వేయి నుంచి 1500 మంది సందర్శకులు వస్తుంటారు. అక్కడ పూర్తిస్థాయి వినోదం, ఆట పరికరాలు, ఆహ్లాదం కోసం ప్రత్యేక ఏర్పాట్లు లేవు. దీంతో చాలామంది అలా వచ్చి ఇలా వెళ్లిపోతున్నారు. ఇలాకాకుండా పార్కులోనే కొద్దిసేపు గడిపిన తర్వాత అక్కడే ఆహారం తీసుకోవడంతో పాటు కొత్త అనుభూతి సొంతం చేసుకునేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ప్రకాశం పార్కు, బాబు జగ్జీవన్‌రామ్ పార్కు, పద్మావతి పార్కు, బైరాగిపట్టెడ పార్కులను ఇలా కొత్తగా తయారు చేయాలనేది అధికారుల ఆలోచన. ముందుగా ప్రజలు ఎక్కువమంది వచ్చే ప్రకాశం పార్కులో ఏర్పాట్లు చేయాలని యోచిస్తున్నారు. ఇక్కడ మ్యూజిక్ ఫౌంటేన్ నిర్మాణం మొదలుపెట్టారు. సుమారు రూ.60 లక్షలతో అందంగా, అబ్బురంగా నిర్మించే ఈ ఫౌంటేన్ సందర్శకులకు కొత్త అనుభూతి పంచనుంది. దీన్ని ప్రత్యేకంగా తయారు చేయిస్తున్నారు. ప్రత్యేక టిక్కెట్ ద్వారా ఈ మ్యూజిక్ ఫౌంటేన్ సందర్శనకు పంపుతారు. ఇతర ఆట పరికరాలు, పచ్చదనం పెంచి.. చుట్టూ చక్కటి నడకదారిని నిర్మించే ఆలోచన ఉంది.

ఫుడ్‌కోర్టుల నిర్వహణ

పార్కుల వద్ద ఉన్న ఖాళీ ప్రదేశాల్లో ఫుడ్‌కోర్టులను పెట్టాలనే ఆలోచన చేస్తున్నారు. అక్కడ స్టాళ్లు ఏర్పాటు చేసుకోవాలనుకుంటున్న వారి దగ్గర నుంచి దరఖాస్తులను తీసుకొని.. తగిన అద్దెను నిర్ణయించి అర్హులకు ఇవ్వాలని భావిస్తున్నారు. వారు ఇచ్చే అద్దెతోనే పార్కుల నిర్వహణ చూడాలనేది ఆలోచన. దీనివల్ల ఇటు కార్పొరేషన్‌కు నిర్వహణ భారం తగ్గడంతో పాటు వచ్చే సందర్శకులకు ఆహారం అందుబాటులో ఉండనుంది. వీటిని అక్టోబరు నుంచి అమలు చేయాలని భావిస్తున్నారు. మొదట ప్రకాశం పార్కులో ప్రయోగాత్మకంగా చూసి.. తర్వాత మిగిలిన పెద్ద పార్కుల్లోనూ ఫుడ్‌కోర్టులు పెట్టాలని యోచిస్తున్నారు.

అభిప్రాయసేకరణ యంత్రాలు..

పార్కుల నుంచి సందర్శకులు బయటకు వెళ్లే ద్వారం వద్ద అభిప్రాయ సేకరణకు ఎలక్ట్రానిక్ యంత్రాలు ఉంచుతారు. సందర్శకులు ఇక్కడ పార్కుల నిర్వహణపై తమ అభిప్రాయాన్ని దీనిలో నమోదు చేయవచ్చు. వెరీ గుడ్, గుడ్, యావరేజ్, పూర్ అనే ఆప్షన్లు దానిలో ఉంటాయి. సందర్శకుడు పూర్ అనే ఆప్షన్‌ను నొక్కగానే ఏ విభాగంలోనో అడుగుతుంది. అది కూడా ఎంటర్ చేసిన తర్వాత, ఫోన్ నంబరు యంత్రంలో నిక్షిప్తం చేయాలి. ఆ నంబరుకు కార్పొరేషన్ అధికారులు ఫోన్ చేసి.. సందర్శకుడి అభిప్రాయాన్ని తీసుకుంటారు. ఎక్కడెక్కడ లోపాలున్నాయో సరిద్దుకునేలా సిబ్బందికి తగిన సూచనలు చేస్తారు. ఈ ఫీడ్‌బ్యాక్‌ను మళ్లీ సందర్శకుడికి పంపుతారు. లోపమున్న చోట తీసుకున్న చర్యలను ఫొటో తీసి పంపేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

స్వచ్ఛత కోసం 'ఈ' పరిశీలన...

ఇక వచ్చే నెల సెప్టెంబరు నుంచి తిరుపతి స్వచ్ఛత కోసం కొత్త విధానాన్ని ప్రయోగాత్మకంగా తీసుకురానున్నారు. డంపర్‌బిన్‌లు గతంలో చెత్తను తరలించేందుకు ఇష్టానుసారం వెళ్లేవి. ఇప్పుడు అలాకాకుండా ఏ చెత్తడబ్బాను ఏ డంపర్ బిన్ ఏ సమయానికి తీసుకెళ్లాలనే విషయాన్ని పక్కాగా నిర్దేశిత ప్రణాళిక ద్వారా చేయనున్నారు. దీంతోపాటు డంపర్‌బిన్‌లకు ఆర్‌ఎఫ్‌ఐడీ యంత్రాన్ని అమర్చుతారు. చెత్తడబ్బాలకు ఒక ప్రత్యేకమైన బార్‌కోడింగ్‌ను పెడతారు. ప్రతి చెత్తడబ్బాను డంపర్‌బిన్ తీసుకెళ్లేటపుడు అక్కడున్న బార్‌కోడింగ్ ఆర్‌ఎఫ్‌ఐడీ యంత్రంలో నమోదు అవుతుంది. దీంతో ఎన్ని గంటలకు, ఎన్ని ట్రిప్పులు, ఎంత సమయం పడుతుందో తెలిసిపోతుంది. దీనికోసం ప్రత్యేకంగా నగరపాలక సంస్థలోని ఒక తాత్కాలిక కమాండ్‌కంట్రోల్ గదిని ఏర్పాటు చేసి ఇక్కడ నుంచి పర్యవేక్షిస్తారు. దీనివల్ల పారదర్శకతతో పాటు నగరం స్వచ్ఛంగా మారడానికి ఆస్కారం ఉంటుంది. ఒకవేళ వాహనానికి ఏవైనా మరమ్మతులు వస్తే వెంటనే డిపోకు తెలిసిపోతుంది. అక్కడి నుంచి మెకానిక్‌లు తరలివస్తారు. దీంతో ప్రతి డంపర్‌బిన్ ఎన్ని ట్రిప్పులు వేస్తోంది..? డ్రైవర్లు పరిస్థితి వెంటనే తెలిసిపోతుంది. ఈ విధానాన్ని సెప్టెంబరు నుంచి అమలులోకి తీసుకురానున్నారు. దీనికోసం డంపర్‌బిన్‌లకు ఆర్‌ఎఫ్‌ఐడీ యంత్రాల కోసం కొంత నిధుల అవసరం అవుతాయి. ఇది విజయవంతం అయితే మరికొన్ని చర్యలు చేపట్టడానికి అధికారులు సమాయత్తం అవుతున్నారు.



తితిదే ఈవోను సత్కరిస్తున్న డా॥మంచు మోహన్‌బాబు

విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్

శ్రీవిద్యానికేతన్ ప్రాంగణం(చంద్రగిరి),న్యూస్‌టుడే: విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ప్రతి విద్యార్థి విద్యపై ఏకాగ్రత చూపి అత్యున్నత ఫలితాలను సాధించాలని తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ అన్నారు. శనివారం శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థల సముదాయంలో నూతన విద్యార్థుల పరిచయ వేదిక (ఫ్రెషర్స్‌డే)ఉత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విలువలతో కూడిన విద్య జీవితాన్ని మార్చివేస్తుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు మానసిక, శారీరక, దేహదారుఢ్యాన్ని పెంపొందించే క్రీడలపై మొగ్గుచూపాలన్నారు. శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థల సీఈవో మంచు విష్ణు మాట్లాడుతూ.. విద్యాసంస్థలో ఎల్‌కేజీతో అడుగుపెట్టే ప్రతి విద్యార్థి పట్టాలు పుచ్చుకుని, అత్యున్నత ఉద్యోగాలతో స్థిరపడుతుంటే తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంతకుముందు విద్యాసంస్థల అధినేత డాక్టర్ మంచు మోహన్‌బాబు తితిదే ఈవోను సత్కరించారు. శనివారం రాత్రి భారీ వర్షం వల్ల పలు సాంస్కృతిక కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడింది. విద్యాసంస్థల ప్రత్యేక అధికారి గోపాలరావు, డైరెక్టరు భగవానులు, సీఏవో తులసినాయుడు, ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణమాచార్యులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తెదేపాకు సిద్ధం కండి : నాని

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : ఇంటింటికీ తెదేపా కార్యక్రమానికి కార్యకర్తలు సిద్ధం కావాలని తెదేపా జిల్లా అధ్యక్షుడు నాని పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరైన తెదేపా ఆదర్శవంతమైన రాజకీయాలను చేస్తోందన్నారు. ఈ లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమమే ఊపిరిగా పాలన సాగిస్తున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. రైతు సంక్షేమం కోసం సాగునీటి ప్రాజెక్టులు, రాజధాని నిర్మాణంతో పాటు రైతు రుణమాఫీ, పరిశ్రమల స్థాపన, రూ.వెయ్యి, రూ.1500 పింఛన్ల పంపిణీ, అడిగిన వారందరికీ రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ గృహకల్ప, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన వంటి పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని ఆయన సూచించారు. 2019 ఎన్నికలే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో ఆహార పదార్థాలను తీసుకెళుతున్న వాహనాన్ని అడ్డుకున్న వైకాపా నేతలు అనవసర రాద్ధాంతం చేయడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఓటమిని ముందే గ్రహించిన ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేయడం శోచనీయమని అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ బాధ్యుడు ఇక్బాల్‌అహ్మద్, కటపల్లె బాబురెడ్డి, శ్రీరామ్, కేశవర్ధన్, జాఫర్, రమాదేవి, సుబ్రమణ్యం, మల్లి, జాండ్ల సర్పంచి శ్రీనివాసులు పాల్గొన్నారు.

తాళ్లపాక చెన్నకేశవస్వామి ఆలయ పవిత్రోత్సవాలు

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: కడప జిల్లా తాళ్లపాకలోని శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో పవిత్రోత్సవాలు ఈ నెల 26 నుంచి 28వరకు నిర్వహించనున్నారు. 25న సాయంత్రం 6గంటల నుంచి 9గంటల వరకు విష్వక్సేన పూజ, అంకురార్పణతో పవిత్రతోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 26న ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు చతుష్టార్చన, యాగశాలపూజ, పవిత్ర ప్రతిష్ఠ నిర్వహిస్తారు. 27న ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పవిత్ర సమర్పణ, యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 28న ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, పవిత్ర వితరణ కార్యక్రమాలు జరగనున్నాయి. సాయంత్రం 6గంటల నుంచి స్వామి, అమ్మవార్లకు వీధి ఉత్సవం నిర్వహిస్తారు.

స్కానింగ్ కేంద్రాలు నిబంధనలు పాటించాలి

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ విజయగౌరి తెలిపారు. శనివారం తిరుచానూరు రోడ్డులోని ఓ ప్రైవేటు హోటల్లో రాష్ట్ర రేడియాలజిస్టుల మూడో వార్షిక సదస్సు('ఐఆర్ఐఏ సమావేశం-2017')కు డీఎంఅండ్‌హెచ్‌వో ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి వెయ్యిమంది మగపిల్లలకు 750 నుంచి 800మంది మాత్రమే ఆడపిల్లలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని స్కానింగ్ సెంటర్లు ఒక ప్రాంతంలో ప్రారంభించి. .ఆపై మరో ప్రాంతానికి తరలించి స్కానింగ్‌లను నిర్వహిస్తున్నట్లు గుర్తించామన్నారు. అలాంటి కేంద్రాలపై చర్యలు తప్పవన్నారు. స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు వాటికి సంబంధించిన ధ్రువపత్రాలను కేంద్రం లోపల, బయట రోగులకు కనపడేలా ప్రదర్శించాలన్నారు. రోగ నిర్ధారణలో రేడియాలజిస్ట్ పాత్ర ఎంతో కీలకమైందని.. ఈ సదస్సు ద్వారా రేడియాలజీలో ఆధునిక వైద్య విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం అభినందనీయమన్నారు. రాష్ట్ర రేడియాలజీ సంఘ కార్యదర్శి డాక్టర్ శ్రీహరిరావు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుల ఆధ్వర్యంలో గతంలోనూ సదస్సును తిరుపతిలో నిర్వహించామని.. తాజాగా ఇక్కడే నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా సదస్సులో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన స్టాల్స్‌ను జాతీయ కార్యదర్శి డాక్టర్ అమరనాథ్ ప్రారంభించారు. వివిధ రకాల ఉదర, లివర్, ప్యాంక్రియాజ్, పిత్తాశయం, టీబీ వ్యాధులపై వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రేడియాలజిస్టులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రేడియాలజీ సంఘం అధ్యక్షులు డాక్టర్ కె.రాజారెడ్డి, కార్యదర్శి డాక్టర్ కిషోర్ కుమార్, కార్యనిర్వాహక ఛైర్మన్ డాక్టర్ ఎ.వై.లక్ష్మి, 13 జిల్లాల రేడియాలజిస్టులు, విదేశీ రేడియాజిస్టులు పాల్గొన్నారు.



రాష్ట్ర రేడియాలజిస్ట్‌ల సదస్సును జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ విజయగౌరి

తిరుపతి

స్పోకెన్ ఇంగ్లిష్‌కు ఉచిత శిక్షణ

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: స్థానిక ప్రకాశం రోడ్డులోని ఆడ్రాయిట్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ థియేటర్ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లిష్‌కు సంబంధించి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ ప్రణీత్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షణ ఇస్తున్నట్లు, ఈ అవకాశాన్ని విద్యార్థులు, యువత, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 23వ తేదీ లోపు ఆసక్తిగల వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.



బర్సరీ అవార్డును అందుకున్న డాక్టర్ ఎస్.మునీంద్ర కుమార్, విద్యార్థిని కె.ప్రియాంకను అభినందిస్తున్న సంచాలకులు డాక్టర్ టి.ఎస్.రవికుమార్

స్విమ్స్‌లో ఇద్దరికి బర్సరీ అవార్డులు

తిరుపతి(స్విమ్స్), న్యూస్‌టుడే: స్విమ్స్ హాస్పిటల్‌లోని న్యూక్లియర్ మెడిసిన్ విభాగానికి చెందిన రెసిడెంట్ వైద్యునికి, విద్యార్థినికి ఉత్తమ పోస్టర్ ప్రజెంటేషన్ చేసినందుకుగాను బర్సరీ అవార్డులను అందుకున్నట్లు స్విమ్స్ సంచాలకులు డాక్టర్ టి.ఎస్.రవికుమార్ తెలిపారు. ఈ నెల 12, 13 తేదీల్లో తమిళనాడులోని కోవై మెడికల్ సెంటర్ అండ్ హాస్పిటల్‌లో వార్షిక న్యూక్లియర్ మెడిసిన్ సమావేశం 'ఎస్.ఎన్.ఎం.ఐ.సథరన్ ఛాప్టర్-2017' సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు స్విమ్స్ నుంచి హాజరైన న్యూక్లియర్ మెడిసిన్ రెసిడెంట్ వైద్యులు డాక్టర్ ఎస్.మునీంద్రకుమార్. . వ్యాధి నిర్ధారణలో పెట్‌సీటీ ప్రాముఖ్యతపై ఇచ్చిన పోస్టర్ ప్రజెంటేషన్‌కు, ఇంటర్న్‌షిప్ విద్యార్థిని కె.ప్రియాంక.. మూత్రపిండాల దాతకు సంబంధించిన అంశంపై చేసిన పోస్టర్ ప్రజెంటేషన్‌కు 'బర్సరీ అవార్డు'లు అందు కున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యుడు, విద్యార్థినిని సంచాలకులు రవికుమార్, న్యూక్లియర్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ టి.సి.కళావత్, వైద్యులు అభినందించారు.

రైతు బజారులో కూరగాయల ధరలు

తిరుపతి(తాతయ్యగుంట), న్యూస్‌టుడే: తిరుపతిలోని రైతు బజారులో కూరగాయల ధర(కిలో)ల వివరాలను ఎస్టేట్ అధికారి అక్తర్ షరీఫ్ తెలిపారు.

శనివారం నాటి ధరలు ఇలా..

టమోటా- రూ.38, వంకాయలు- రూ.20, రూ.30 బెండకాయలు- రూ.24, మిరపకాయలు- రూ.25, రూ.40, కాకరకాయలు- రూ.30, బీరకాయలు- రూ.24, కాలిఫ్లవర్- రూ.25, అల్లం- రూ.45, రూ.60, క్యారెట్- రూ.52, క్యాబేజి- రూ.14, దొండకాయలు- రూ.18, సొరకాయలు- రూ.10, ఉర్లగడ్డలు- రూ.18, తెల్లగడ్డలు- రూ.60, ఎర్రగడ్డలు- రూ.23 చామగడ్డలు- రూ.30, కందగడ్డలు- రూ.40, పందిరి చిక్కుడు- రూ.40, గోరు చిక్కుడు- రూ.20, దోస కాయలు- రూ.18, అరటికాయ(1)- రూ.9, మునక్కాయలు- రూ.40, బీట్‌రూట్- రూ.28, ముల్లంగి- రూ.15, బీన్స్- రూ.40, ఆకుకూరలు- రూ.5. ఈ ధరలు ఆదివారం ఉదయం 8గంటల వరకు అమలులో ఉంటాయి.

25న కపిలేశ్వరాలయంలో వినాయకచవితి

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తిరుపతిలోని శ్రీకపిలేశ్వరాలయంలో ఈనెల 25వ తేదీ వినాయక చవితి ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి మూలవర్లకు అభిషేకం, అర్చన నిర్వహించనున్నారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు వినాయకస్వామి మూషిక వాహనంపై ఊరేగి భక్తులకు దర్శనం ఇస్తారు.

'గృహ'మే కదా.. మురుగునీటి సీమ

- నివాసాల ఎదుటే మురుగు
- ప్రబలుతున్న వ్యాధులతో ఆందోళన
- పట్టించుకోని నగరపాలిక అధికారులు

అవిలాల, తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే : అక్కడున్న వారందరూ పేదలు.. రెక్కాడితేకానీ డొక్కాడని జీవితాలు వారివి.. ప్రభుత్వం కట్టించిన గృహాల్లో నివాసం ఉంటున్నారు.. ఇళ్లు కట్టించి ఇచ్చాం.. వసతులు మమ్మల్ని అడగొద్దు.. అన్న చందంగా వ్యవహరిస్తున్నారు నగరపాలిక అధికారులు. . ఫలితంగా మురుగు మధ్యనే ఉంటూ తీవ్ర దుర్భరమైన జీవనం సాగిస్తున్నారు.. రాజీవ్ గృహకల్ప పక్కన నిర్మించిన అర్బన్ హౌసింగ్ కాలనీని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆయన రాకతోనైనా తమ కాలనీని శుభ్రం చేస్తారనుకున్నారు అక్కడి పేదలు. మీరు మురుగు మధ్యలో జీవనం సాగిస్తే మాకేంటి అనుకున్నారో ఏమో.. నగరపాలిక అధికారులు కనీసం పక్కన ఉన్న కాలనీలో మురుగు కాలువలు సైతం శుభ్రం చేయలేదంటే ఆ ప్రాంత ప్రజలపై అధికారులకు ఉన్న ప్రేమ ఎలాంటిదనేది.. వారు విధులు ఎంతమేర శుద్ధంగా నిర్వహిస్తున్నారనేది చెప్పకనే చెబుతోంది.

ఇదీ సమస్య.. పట్టణంలోని పేదలకు గూడు కల్పించాలనే సదుద్దేశంతో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గృహకల్ప పేరుతో గృహాలు నిర్మించింది. నగరంలోని పేదలను అవిలాల వద్ద ఉన్న రాజీవ్ గృహకల్పలోకి మార్పుచేసింది. ఇక్కడ 420గృహాలు ఉంటే 200 గృహాల్లో మాత్రమే ప్రజలు నివశిస్తున్నారు. ఈ గృహాలు అర్బన్ హౌసింగ్ పథకం కింద నిర్మించారు. ఆయా కుటుంబాల నుంచి వెలువడే వృథా నీరు బయటకు వెళ్లే వీలుగా వాటి సమీపానే ఓ సంప్ ఏర్పాటుచేశారు. ఈ నీటిని బయటికి పంపే మార్గం ఏమీలేదు. ఈ సంప్ నిండిపోయి మురుగు కాలువల్లో నీరు నిలచిపోయి.. చివరకు నివాసాల్లోకి వచ్చేస్తున్నాయి. రాజీవ్ గృహకల్ప గృహాల నుంచి వచ్చే నీరు పక్కనే ఉన్న పెద్ద కాలువ ద్వారా పంపే వీలుగా కాలువలు నిర్మించారు. అయితే అందులో స్థానికంగా ఉన్న పేదలు పలువురు నివాసాలు ఏర్పాటుచేసుకున్నారు. దీంతో మురుగు వెళ్లడానికి మార్గం లేకుండా పోయింది. కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ఈ నీరంతా నిల్వచేరడంతో ఇళ్ల వద్ద పాచిపట్టి దోమలు తాకిడి ఎక్కువగా ఉంది.



కాలువలో పేరుకు పోయిన వ్యర్థాలు



మురుగునీటి సంప్ నిండిపోయిన దృశ్యం

రెండు నెలలకోసారి..



రాజీవ్ గృహకల్ప వద్ద ఏర్పాటుచేసిన మురుగు కాలువలను రెండు, మూడు నెలలకోసారి వచ్చి నగరపాలిక పారిశుద్ధ్య సిబ్బంది శుభ్రం చేస్తున్నారు. దీంతో కాలువల్లో వ్యర్థాలు నిలిచిపోవడంతో పాచిపట్టి దోమలు ఎక్కువగా ఉన్నాయి. ఈ కారణంగా డెంగీ, మలేరియా తదితర విషజ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది. నగరపాలిక అధికారులు స్పందించి వారానికోసారైనా కాలువలు శుభ్రం చేయాలి.

- కృష్ణయ్య, స్థానికుడు

మురుగు బయటికి పంపాలి..



రాజీవ్ గృహకల్పలో మురుగు కాలువల్లోని నీరు బయటికి వెళ్లే మార్గం చూపించాలి. వ్యర్థ నీరు బయటికి వెళ్లే మార్గం ఉంటే కాలువలను మేమే శుభ్రం చేసుకుంటాం. నగరపాలిక అధికారులకు వినతి ఇచ్చినా పట్టించుకోవడంలేదు. రెండు నెలల క్రితం ఒక్కసారి పారిశుద్ధ్య సిబ్బంది వచ్చి సగం కాలువలు శుభ్రం చేశారు. మిగిలిన సగం అలాగే వదిలేశారు. కాలనీలో మురుగు నీరు కారణంగా దుర్వాసనకు ఉండలేకున్నాం.

- ఖాదర్ బాషా, స్థానికుడు

సంప్‌లు శుభ్రం చేయాలి..



రాజీవ్ గృహకల్పలో నివాసంఉన్న ఇళ్లలోని మురుగునీరు, వ్యర్థ నీరు నిల్వ చేరడానికి రెండు సంప్‌లు నిర్మించారు. ప్రస్తుతం ఈ రెండు సంప్‌లు నిండిపోయి, ఇళ్ల వద్ద మురుగు చేరుతోంది. స్వచ్ఛభారత్ అని చెబుతున్న అధికారులు ఇక్కడ ఉన్న మురుగు గురించి పట్టించుకోవడంలేదు. నగరపాలిక అధికారులు వ్యర్థాలు వేయడానికి డంపర్‌బిన్ ఏర్పాటుచేశారు. అందులో ఉన్న చెత్తను తీయడం మాత్రం మరిచిపోయారు. దీంతో డంపర్‌బిన్ శిథిలావస్థకు చేరుకుంది, వ్యర్థాలను స్థానికులు కాల్చేస్తున్నారు.

- బషీర్ బాషా, స్థానికుడు

బ్రహ్మోత్సవాలపై 23న తమిళనాడు ఆర్టీసీతో ఒప్పందం

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఏపీలో తమిళనాడు బస్సులు ప్రత్యేకంగా నడిపేందుకు ఏపీఎస్ ఆర్టీసీతో ఈ నెల 23న తిరుపతి ఆర్‌ఎం కార్యాలయంలో ఒప్పందం కుదుర్చుకోనున్నారు. తమిళనాడు - ఏపీ రాష్ట్రాల మధ్య బస్సుల రాకపోకలకు సంబంధించి రూట్లు, సర్వీసుల కేటాయింపులకు సంబంధించి ఒప్పందం ఉన్నా శ్రీవారి బ్రహ్మోత్సవాలలో ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు రెండు రాష్ట్రాల మధ్య ప్రత్యేకంగా మరో ఒప్పందం చేసుకోవడం ఆనవాయితీ. దీనిలో భాగంగా త్వరలో నిర్వహించనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలపై ఇరురాష్ట్రాల ఆర్టీసీ అధికారుల మధ్య ఈ నెల 23న సమావేశం జరుగనుంది. తమిళనాడు నుంచి ఈడీలు, వేలూరు, కంచి ఆర్టీసీ అధికారులు తిరుపతి సమావేశానికి హాజరుకానున్నారు. ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆర్‌ఎం వి.నాగశివుడు ఆయా డీఎంలు, అధికారులను ఆదేశించారు.

దుకాణంలో పోలీసుల తనిఖీ

ఇంటెక్స్ ఉత్పత్తుల నకిలీపై ఫిర్యాదుతోనే..



తనిఖీలు నిర్వహిస్తున్న ఈస్ట్ సీఐ రామ్‌కిషోర్

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: ఇంటెక్స్ మొబైల్ కంపెనీకి చెందిన నకిలీ విడిభాగాలను విక్రయిస్తున్నట్లు అందిన ఫిర్యాదు మేరకు ఈస్ట్ పోలీసులు శనివారం శ్రీదేవి కాంప్లెక్స్‌లోని ఓ దుకాణంలో తనిఖీలు చేపట్టారు. ఈస్ట్ సీఐ రామ్‌కిషోర్ తెలిపిన వివరాల మేరకు.. మహారాష్ట్ర, కొల్హాపూర్‌కు చెందిన ఇంటెక్స్ కంపెనీ ప్రతినిధులు మధుర్‌కుమార్ తిరుపతిలోని స్థానిక శ్రీదేవి కాంప్లెక్స్‌లోని దుకాణం నెం.93లో ఇంటెక్స్ కంపెనీకి చెందిన బ్యాటరీలు, స్క్రీన్, ఇతర విడిభాగాల నకిలీ వస్తువులను విక్రయిస్తూ వినియోగదారులను మోసగిస్తున్నారని ఈస్ట్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈ మేరకు కేసును నమోదు చేసిన పోలీసులు శ్రీదేవి కాంప్లెక్స్‌కు చేరుకుని సదరు దుకాణంలో నకిలీ ఇంటెక్స్ విడిభాగాలను తనిఖీ చేసి వాటిని సేకరించి స్టేషన్‌కు తరలించారు. దీనిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు.



హతవిధి.. మాడవీధి..

నేటి చిత్రం

తిరుపతి నగరంలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయ దక్షిణ మాడవీధిలో మురుగు పొంగి రోడ్డుపై పారుతోంది. వారం రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని స్థానికులు తెలిపారు. వర్షం పడినపుడు వీధి పరిస్థితి అధ్వానంగా తయారవుతోందని చెప్పారు. నగరపాలక సిబ్బందికి తెలిపినా చర్యలు లేవని సంబంధిత అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు.

ఈనాడు, తిరుపతి

డెక్కన్‌లో నూతన వృత్తి విద్యా కోర్సులు ప్రారంభం

కుర్రకాలువ (రేణిగుంట), న్యూస్‌టుడే: రాష్ట్ర టెక్నికల్ బోర్డు గుర్తింపు పొందిన నూతన వృత్తి విద్యా కోర్సులైన ఇండస్ట్రియల్ సెఫ్టీ, వెబ్ డిజైనింగ్ కోర్సులను డెక్కన్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫెర్గూసన్ సెంటర్ ఫర్ హయ్యర్ స్టడీస్‌కు మంజూరు చేశారని ఆడ్మిన్ ఇన్‌ఛార్జి డాక్టర్ సోమశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇండస్ట్రియల్ సెఫ్టీ పూర్తి చేసిన వారికి అనేక పారిశ్రామిక రంగాల్లో భద్రతా సూపర్‌వైజర్లుగా, అధికారులుగా, ఆడిటర్లుగా, ఇంజినీర్లుగా ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. దీని కోసం ఏదైనా డిగ్రీ (సైన్స్ గ్రూపు), లేదా ఇంజినీరింగ్ పూర్తిచేసి రెండు సంవత్సరాలు అనుభవం ఉండాలని తెలిపారు. వెబ్‌డిజైనింగ్ కోర్సు పూర్తి చేసిన వారికి మల్టిమీడియా, గ్రాఫిక్స్, యానిమేషన్, వెబ్ డెవలప్‌మెంట్ మొదలైన రంగాల్లో ఉపాధి పొందవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 7842001040, 48 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

తిరుపతి

నయనానందకరం.. రాములవారి కల్యాణం

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీరాముడు జన్మ నక్షత్రం పునర్వసు పురస్కరించుకుని శనివారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. కల్యాణోత్సవ మండపంలో సీతారాముల వారికి వేదమంత్రోచ్ఛరణ, మంగళవాద్యాల నడుమ నిర్వహించిన కల్యాణం ఆద్యంతం నయనానందకరంగా సాగింది. కల్యాణోత్సవంలో రూ.500 చెల్లించి పాల్గొన్న దంపతులకు ఆలయం అధికారులు రవికె, ఉత్తరీయం, స్వామివారి ప్రసాదం కానుకగా ఇచ్చారు. సాయంత్రం ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయం నాలుగు మాడవీధుల్లో ఊరేగిస్తూ శ్రీరామచంద్ర పుష్కరిణికి తీసుకువెళ్లారు. అక్కడ స్వామివారికి ఆస్థానం, ఊంజల సేవ నిర్వహించారు. అనంతరం పుష్కరిణి హారతిని ఆలయం అర్చకులు సమర్పించారు. మళ్లీ స్వామివారు ఆలయానికి చేరుకున్నారు. రాత్రి స్వామివారికి ఏకాంత సేవ నిర్వహించారు.



రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న ఎకె. అగర్వాల్

రైల్వేస్టేషన్‌లో తనిఖీలు

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: రైల్వేస్టేషన్‌లో ఈ నెల 16 నుంచి 31వరకు దేశవ్యాప్తంగా రైల్వేశాఖ చేపట్టిన స్వచ్ఛభారత్ -స్వచ్ఛరైల్ కార్యక్రమంలో భాగంగా శనివారం తిరుపతి రైల్వేస్టేషన్‌లో చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఏకే అగర్వాల్ పాల్గొన్నారు. పట్టాలపై నీటి పైపులతో శుభ్రం చేశారు. ఎన్ని చెత్త కుండీలు ఉన్నాయి.. ఎలా ఉన్నాయి.. నీటి పైపులు శుభ్రత, ప్లాట్‌ఫామ్‌లపై పారిశుద్ధ్యం సహా ఎక్సలేటర్లు, విద్యుత్ సరఫరా తదితర అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సురేంద్రనాయక్, ఎల్ఓ కుప్పాల సత్యనారాయణ, ఎస్ఎంఆర్ సుబోధ్‌మిత్రా, ఇంజనీర్ సాంబమూర్తి, రైల్‌టెల్ నాగిరెడ్డి, ఎలక్ట్రికల్ ఈడీ ఆంజయ్య, జేఈ రామ్మోహన్‌రావు, హెల్త్ ఆఫీసర్ హేమరాజ్‌మీనా, సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్పీఎఫ్ ఎస్ఐ శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: స్థానిక టౌన్‌క్లబ్ కూడలిలోని మహతి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గతవారం వీఆర్‌వో, గ్రూప్-4, కానిస్టేబుల్, ఎస్ఐ, ఫారెస్ట్ ఆఫీసర్స్‌కు నిర్వహించిన ప్రతిభా పరీక్షలో అయిదుగురు విద్యార్థులు తమ ప్రతిభ చాటారని సంస్థ డైరెక్టర్ టి.రమణకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టి.నరేష్, శివశంకర్, సుజనా, విజయకుమార్ నాయక్, హేమంత్ విద్యార్థులు అత్యధికంగా మార్కులు సాధించారని, వీరికి ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

తిరుపతి సినిమా



ప్రతాప్ - నేనే రాజు నేనే మంత్రి
జయశ్యామ్- జయ జానకీ నాయక
విఖ్యాత్- లై
బిగ్‌సినిమా- లై
వేల్‌రామ్స్- బాహుబలి 2
జగత్- ఫిదా
శ్రీనివాస- నక్షత్రం
కృష్ణతేజ- నేనేరాజు నేనేమంత్రి
సంధ్య - ఆనందో బ్రహ్మ
సీవీఎస్- నక్షత్రం
మినీ ప్రతాప్- ఫిదా
శ్రీనివాసతేజ- అనబెల్లె
పీజీఆర్- జయ జానకీ నాయక
తేజ - గౌతమనంద
ఐ.ఎస్.మహల్- శివగంగ
పళణి- పోదువగ ఎన్ మనసు తంగం(త)

వన్యప్రాణులను రక్షించండి

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: రోజుకోజుకు అంతరించిపోతున్న వన్యప్రాణుల ఆవశ్యకతను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి పాఠశాలలో సేవ్ వైల్డ్ లైఫ్ అనే కార్యక్రమం నిర్వహించినట్లు రత్నం పాఠశాల డైరెక్టర్ కృష్ణకిశోర్ అన్నారు. స్థానిక తిరుమల బైపాస్ రోడ్డులోని రత్నం పాఠశాలలో శనివారం వన్యప్రాణులను రక్షించాలనే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాలలో అడవిని తిలపించేలా అలంకరించి, వివిధ జంతువుల బొమ్మలను ఏర్పాటు చేశారు.

సీఎంకు వినతుల వెల్లువ..

తితిదేలో హాకర్స్‌ను వేధిస్తున్నారంటూ విజిలెన్సు అధికారులపై సీఎంకు ఫిర్యాదు

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: తిరుపతి శ్రీ పద్మావతి అతిథిగృహంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతులు వెల్లువెత్తాయి. పలువురు రోగులు తమకు సీఎం సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేయాలని, తితిదేలో హాకర్స్‌కు లైసెన్సులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. శ్రీవారిమెట్టు హాకర్స్‌పై తితిదే విజిలెన్సు అధికారులు కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేశారు. వ్యక్తిగత సమస్యలు, వేతనాలు, క్రమబద్ధీకరణ తదితర అంశాలపై ఉద్యోగులు తదితరులు తమ సమస్యలను లిఖిత పూర్వకంగా విన్నవించుకున్నారు.

శ్రీవారిమెట్టు వద్ద చిరువ్యాపారాలు చేసుకుని జీవనం సాగిస్తున్నవారిపై విజిలెన్సు అధికారులు వేధిస్తూ చంద్రగిరి పోలీస్‌స్టేషన్‌లో నలుగురు మహిళలపై కేసులు పెట్టారని.. ఈ విషయమై 1100కు ఫిర్యాదుచేసినా పట్టించుకోలేదని హేమలత అనే మహిళ ముఖ్యమంత్రికి విన్నవించారు. ఈ విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా పాలనాధికారికి సూచించారు. నారా లోకేష్ యువసేన నాయకులు శ్రీనివాసులు, తేదేపా మహిళా నాయకురాలు పి.లక్ష్మి, చిరంజీవి, సుబ్బమ్మ తదితరులు సీఎంకు వినతిపత్రం అందజేశారు. తిరుమలలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి లైసెన్సులు ఇప్పించాలని కోరారు. ఎంఆర్‌పల్లికి చెందిన జిల్లా నాయకులు చినబాబు ఆధ్వర్యంలో లైసెన్సు సర్వేయర్ల అసోసియేషన్ నాయకులు మల్లికార్జున, రవి, రామచంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో 250 మంది సర్వేయర్లు రెవిన్యూ మండల కార్యాలయాలలో సర్వేయర్లకు అసిస్టెంట్లుగా పనిచేస్తున్నారని కనీస వేతనాలు అందించి, క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. నారావారిపల్లెకు చెందిన రైతుకు వైద్య ఖర్చుల కోసం రూ.2లక్షల నిధులు మంజూరు చేశారు. ఆయా వినతులను జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్నకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. సీఎం వెంట ఎస్పీ అభిషేక్ మహంత్, శాసన సభ్యురాలు సుగుణమ్మ, తుడా ఛైర్మన్ నరసింహయాదవ్ తదితరులు ఉన్నారు.



శ్రీవారిమెట్టు వద్ద హాకర్స్‌పై కేసులు పెడుతున్నారంటూ సీఎంకు ఫిర్యాదు చేస్తున్న హేమలత



ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరుతున్న నారావారిపల్లెకు చెందిన రైతు

బ్రోచర్లు ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

తెలుగుదేశం పార్టీ క్రైస్తవులకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిక్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు వై.ప్రవీణ్ రూపొందించిన కరపత్రాలను శనివారం శ్రీ పద్మావతి అతిథిగృహంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చర్చిల నిర్మాణానికి, విదేశీ విద్యకు రూ.10లక్షలు ఆర్థిక సాయం చేస్తున్నట్లు సీఎం తెలిపారు. తెదేపా జిల్లా అధ్యక్షులు పులివర్తి నానీ, ఎమ్మెల్యే సుగుణమ్మ, నగర పార్టీ అధ్యక్షులు భాస్కర్, ఆరోగ్య విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ సుధారాణి, పుష్పావతి, మోహన్‌రావు, డాక్టర్ బీఎల్ సంజయ్, బి.కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విచారణకు ఆదేశించడం సంతోషకరం

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత మరణంపై ఆ రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించడం హర్షణీయమని తమిళనాడు తెలుగు యువశక్తి అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి అన్నారు. న్యాయ విచారణకు ఆదేశించడంపై స్థానిక అలిపిరి పాదాలమండపం వద్ద శనివారం తమిళనాడు తెలుగు యువశక్తి ఆధ్వర్యంలో టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయలలిత మరణంపై సీబీఐ విచారణ జరిపించాలని కోరుతూ గతంలో అలిపిరిలో శ్రీవారి హుండిలో వినతిపత్రాలు సమర్పించానని, ఈ నేపథ్యంలో స్వామివారి కరుణతో విచారణ త్వరలో ప్రారంభం కానుందన్నారు. పన్నీరుసెల్వం ఎలాంటి విచారణకు తాను మొగ్గు చూపలేదని, పదవికి రాజీనామా చేసిన తరువాత జయ మరణంపై పలు అనుమానాలు వ్యక్తం చేశారన్నారు. దాంతో అమ్మ విధేయుడిగా ఉన్న నమ్మకాన్ని కోల్పోయారన్నారు. జయలలిత మరణంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని, ఇందులో పాత్రధారులు, సూత్రధారులైన వారు ఎక్కడికి వెళ్లకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో ఈ విచారణ జరిపించాలని, కారకులపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో శివశంకర్‌రెడ్డి, నాగేశ్వరరావు, వర్ధన్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అలిపిరిలో టెంకాయలు కొడుతున్న తమిళనాడు తెలుగు యువశక్తి నేతలు

నటుడు సుమన్‌కు సన్మానం

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: ప్రముఖ సినినటుడు సుమన్‌ను జాతీయ మత్స్యకారుల సంఘం, తెదేపా నాయకులు ఘనంగా సన్మానించారు. శ్రీవారి దర్శనార్థం తిరుపతికి విచ్చేసిన సుమన్‌కు శనివారం ఓ ప్రైవేట్ హోటల్‌లో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జాతీయ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వి.మునిబాల సుబ్రహ్మణ్యం, తెదేపా మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పి.బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, 28వ డివిజన్ కార్యనిర్వాహణ కార్యదర్శి జి.సి.ఎస్.రాజు, పి.భక్తవత్సలం, ధన, శారదమ్మ, గురుస్వామి, రామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



సుమన్‌తో జాతీయ మత్స్యకారుల సంఘం నాయకులు

రాష్ట్ర పోటీలకు జిల్లా ఫుట్‌బాల్ జట్టు

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: అనంతపురంలో ఆదివారం నుంచి నిర్వహించనున్న 14 ఏళ్ల లోపు బాలుర ఫుట్‌బాల్ రాష్ట్ర పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు శనివారం తిరుపతిలో బయలుదేరింది. శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల క్రీడామైదానంలో జరిగిన ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులను క్రీడా సంఘం కార్యదర్శి డి.జగన్నాథరెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో సీనియర్ డైనమోస్ ఫుట్‌బాల్ క్లబ్ క్రీడకారులు ఎంఆర్‌రాజ తదితరులు పాల్గొన్నారు.

జట్టు: బి.మేఘనాథరెడ్డి(తిరుపతి), సి.యశ్వంత్(చంద్రగిరి), జె.విజయ్‌బాదూర్, కె.జాకబ్, జి.వెంకటేష్, బి.ఉదయ్‌కిరణ్‌రెడ్డి(తిరుపతి), సీహెచ్.శివ(చంద్రగిరి), కె.హర్షవర్ధన్, కె.సోహిత్‌కుమార్(తిరుపతి). ఎంయూ.కార్తికేయరెడ్డి(మదనపల్లె), టి.శరవణ్‌కుమార్, టి.నాగేంద్రబాబు, జె.మోహన్‌కృష్ణ(చంద్రగిరి), కె.భవీష్(రేణిగుంట), పి.మురళి, ఎం.జయప్రకాష్(పుత్తూరు), ఎల్.హరిష్, ఎన్.మోహిత్ (తిరుపతి) ఎంపికయ్యారు.



జట్టుతో జిల్లా ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి డి.జగన్నాథరెడ్డి తదితరులు.




వంటలు నేర్పిస్తున్న శిక్షకురాలు గీతిక


పాల్గొన్న యువతులు, మహిళలు


బహుమతులతో విజేతలు

ఎంతో రుచి.. తినరా మైమరచి

'ఈనాడు'-ప్రియా రైస్‌రిచ్ ఆయిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: ఈనాడు-ప్రియా రైస్ రిచ్ ఆయిల్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక సూర్య ప్రతాప్ కల్యాణ మండపంలో శనివారం ఘుమఘుమలాడే కమ్మని వంటకాల తయారీపై నిర్వహించిన ఉచిత శిక్షణ గృహిణులకు కొత్త రుచులను పరిచయం చేసింది. ఈ కార్యక్రమాన్ని ప్రియా రైస్ రిచ్ ఆయిల్ సేల్స్ ఆఫీసర్లు అశోక్, మధు వంటల తయారీ శిక్షకురాలు గీతిక జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ శిక్షణకు చిత్తూరుతో పాటు పరిసర ప్రాంతాల నుంచి మహిళలు, విద్యార్థినులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రియా రైస్ రిచ్ సేల్స్ ఆఫీసర్ అశోక్ మాట్లాడుతూ ఎంత ఎక్కువగా నూనె వినియోగిస్తే వంటకాలు అంత ఎక్కువ రుచిగా ఉంటాయనేది అపోహ మాత్రమేనని చెప్పారు. ప్రియా రైస్‌రిచ్ ఆయిల్‌ను వినియోగించడం ద్వారా శరీరంలో చెడు కొవ్వును తగ్గించి మంచి కొవ్వును పెంచి గుండె ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ నూనెలో అనేక పోషకాలు ఉన్నాయని.. ఇంతటి మేలు చేసే ప్రియా రైస్‌రిచ్ ఆయిల్‌ను ప్రతి ఒక్కరూ వినియోగించాలని సూచించారు. అనంతరం ఓట్స్ మూంగ్‌దాల్ టిక్కీ, జోధ్‌పురి వెజ్ పలావ్, సోయా చంక్స్ కర్రీ, స్పినాచ్ అండ్ కార్న్ ఛీజ్ శాండ్‌విచ్ తయారీ విధానాన్ని వంటల తయారీ శిక్షకురాలు వంటలు వండి మహిళలకు తెలిపారు. మహిళలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిస్తూ ఘుమఘుమలాడే వంటల తయారీ కార్యక్రమాన్ని కొనసాగించారు.

లక్కీడ్రా విజేతలు వీరే..

వంటల తయారీ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ ఒక ఉచిత కూపన్‌ను అందించారు. అందులో వారి పేర్లు, చిరునామా, ఫోన్‌నెంబర్లు రాయించి వేదికపై ఉన్న డబ్బాలో వేయించారు. శిక్షణ కార్యక్రమం చివర్లో డబ్బాలో ఉన్న కూపన్లను చిన్నపిల్లలతో తీయించి లక్కీడ్రా ద్వారా విజేతల్ని ఎంపిక చేశారు. ప్రథమ బహుమతి ద్రాక్షాయణి, ద్వితీయ జమున, తృతీయ బహుమతులను హిమంత్, కృష్ణవేణి, శోభ సాధించారు. వీరికి బహుమతుల్ని అందజేశారు. అలాగే ఈ శిక్షణకు హాజరైన ప్రతి ఒక్కరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రియా రైస్ రిచ్ చిత్తూరు పంపిణీదారుడు గోపాలకృష్ణ పాల్గొన్నారు.

పద్మావతమ్మా...కరుణించవమ్మా..!

కుంకుమార్చనలో పాల్గొన్న మాతాజీలు


శాకాంబరి అలంకారంలో పద్మావతి అమ్మవారు

పీలేరు ఆర్‌ఎస్‌మెయిన్, న్యూస్‌టుడే : పీలేరు పట్టణం కోటపల్లెలో వెలసిన శ్రీవేంకటేశ్వరాలయంలో పద్మావతి అమ్మవారు శుక్ర, శనివారాల్లో శాకాంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు సతీష్‌కుమార్ ఆచార్యులు, లక్ష్మీనరసింహాచార్యుల ఆధ్వర్యంలో పద్మావతి అమ్మవారికి వివిధరకాల పూలు, కూరగాయలు, రంగురంగుల దీపాలతో అలంకరించారు. పద్మావతమ్మ ఉత్సవ విగ్రహాన్ని ఆలయ ప్రాంగణంలో వేదికపై ఉంచి అర్చకులు సతీష్‌కుమార్ ఆచార్యులు కుంకుమార్చన చేశారు. మాతాజీలు ఆలయ ప్రదక్షిణ అనంతరం దేవతామూర్తులను దర్శించుకున్నారు. కార్యక్రమాలను మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథరెడ్డి సతీమణి రుక్మిణమ్మ పర్యవేక్షించారు.

28 మండలాల్లో వర్షం

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ద్రోణి, నైరుతి రుతుపవనాల ప్రభావంతో శుక్రవారం రాత్రి జిల్లాలోని 28 మండలాల్లో ఓ మోస్తరు నుంచి తేలికపాటి వర్షం కురిసింది. నాగలాపురం మండలంలో 32.2 మి.మీటర్లు, శాంతిపురం 22.0, వి.కోట 21.2, రామకుప్పం 20.4, నింద్ర 17.6, పిచ్చాటూరు 13.2, విజయపురం 12.8, గుడిపాల 10.8, పెద్దమండ్యం 9.4, కడకల 8.4, నగరి 8.2, ఎర్రావారిపాళ్యం 6.8, చిన్నగొట్టిగల్లు 6.4, వరదయ్యపాళ్యం 5.6, నారాయణవనం 5.0, వెదురుకుప్పం, పాలసముద్రం, చిత్తూరు 4.2, ఏర్పేడు 3.4, పుత్తూరు, పీటీఎం, సదుం, తొట్టంబేడు, గంగాధరనెల్లూరు 3.2, మదనపల్లె 2.4, రొంపిచెర్ల 1.8, కార్వేటినగరం, గంగవరం మండలాల్లో 1.6 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది.

5,474 'నీరు - ప్రగతి' పనులు మంజూరు

జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న

చిత్తూరు(జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : జిల్లాలో నీరు-ప్రగతి పనులు వేగవంతం చేయాలని జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి జిల్లా సచివాలయంలో జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటికే మంజూరు చేసిన నీరు-ప్రగతి పనులు అనుకున్నంత వేగంగా పూర్తి చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మదనపల్లె ఈఈ పరిధిలో 910 పనులు మంజూరు చేస్తే 320 పనులు పూర్తి చేశారని, తిరుపతి ఈఈ పరిధిలో 185 పనులు, చిత్తూరు ఈఈ పరిధిలో 130 పనులు పూర్తి చేశారని, ఇలా అయితే లక్ష్యాలు ఎలా చేరుకోగలమని ప్రశ్నించారు. నత్తనడకన పనులు సాగుతున్న పలమనేరు, శ్రీకాళహస్తి డీఈలను వివరణ కోరారు. నీరు-ప్రగతి పనులపై మండలాల వారిగా ఏఈ, ఈఈ, డీఈలతో సమీక్ష నిర్వహించారు. నీరు-ప్రగతి కింద తాజాగా మరో 5,474 పనులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ పనులకు సంబంధించి తీర్మానాలను వచ్చే శనివారం లోపు తీసుకోవాలన్నారు. తీర్మానం చేసిన పనులనే చేపట్టాలని ఆదేశించారు. తీర్మానాల్లో లేని పనులు చేస్తే బిల్లులు చెల్లించడం జరగదని, సదరు పనులను రద్దు చేస్తామని హెచ్చరించారు. పంటసంజీవని నీటి కుంటల తవ్వకంలో శ్రీకాళహస్తి, నగరి, తిరుపతి, చంద్రగిరి ఏపీడీలు భాగా పనిచేస్తున్నారంటూ అభినందించారు. ఇదే సమయంలో మదనపల్లె, చిత్తూరు, ములకలచెరువు, సదుం ఏపీడీల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాల్లో భూగర్భ జలాలు లోతులో ఉన్నాయి. ఇక్కడే పంటకుంటలు అవసరం ఎక్కువ. ఈ విషయాన్ని రైతులకు వివరించి ఎక్కువ సంఖ్యలో కుంటలు తవ్వించాలన్నారు. జిల్లాలో ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణాన్ని ఉద్యాన, డ్వామా, డీఆర్‌డీఏ శాఖలు సమన్వయంతో పనిచేసి పెంచాలన్నారు. మేలు రకాలైన వంగడాలను తెప్పించి రైతులకు పంపిణీ చేయాలన్నారు. అంతర పంటలను ప్రోత్సహించాలన్నారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, జీపీఎస్‌తో ఫొటోతో సహా కైజాలా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. గ్రామాలను వ్యర్థరహితం చేయాలన్నారు. సీసీ రోడ్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఎన్టీఆర్ హౌసింగ్, మొక్కల పెంపకంపై సమీక్షించారు.


అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న

రోడ్డు ప్రమాదాలపై ప్రతిజ్ఞ

రాష్ట్రంలో చిత్తూరు జిల్లాలోనే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని జిల్లా పాలనాధికారి చెప్పారు. రోజుకు సగటుగా ముగ్గురు రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్నారన్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటలలోపు ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సంకల్పం గ్రామసభల్లో రోడ్డు ప్రమాదాల నివారణలపై అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించాలని ఆదేశించారు. పోలీసు అధికారులతో కలిసి జిల్లా అధికార యంత్రాంగం రోడ్డు ప్రమాదాల నివారణకు ఒక ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. డీపీవో, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ, పీఆర్ ఎస్ఈ, జిల్లా పరిషత్తు సీఈవోలు శ్రద్ధపెట్టి గ్రామపంచాయతీల పరిధిలోని జాతీయ రహదారుల కూడలను ప్రత్యేకంగా తీర్చిదిద్దాలన్నారు. రోడ్ హంప్స్ పెట్టాలని, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో జేసీ-2 చంద్రమౌళి, శిక్షణ కలెక్టరు కీర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


వసంత మండపంలో సంకల్ప పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా వసంతోత్సవం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం వసంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ విశేషోత్సవాల్లో ఉదయం శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవమూర్తులను చతుర్మాడ వీధుల్లో ఊరేగించారు. అనంతరం సన్నిధివీధిలోని వసంత మండపంలో ఉత్సవర్లను ఉంచి సంకల్ప పూజలు నిర్వహించారు. గోక్షీరం, చందనం, పంచామృతం, నారికేళజలం, విభూదీ తదితర పూజా ద్రవ్యాలతో ఉత్సవమూర్తులను ఘనంగా అభిషేకించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరణలు చేపట్టారు. ధూప, దీప, నివేదనలు సమర్పించాక భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు గురవయ్యనాయుడు, ఈవో భ్రమరాంబ, ధర్మకర్తల మండలి సభ్యులు జయగోపాల్, ప్రమీలమ్మ, సంబంధం గురుకుల్, ఆలయ ఏఈవో మోహన్, అర్చకులు సురేష్, రామ్‌నాథ్‌గురుకుల్ తదితరులు పాల్గొన్నారు.


ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్న అర్చకస్వాములు

నేతల వర్గం.. అభివృద్ధికి పగ్గం

(మొదటి పేజీ తరువాయి) రీతిలో ఉండిపోవడం వల్ల పనులు ఎక్కడిక్కడ ఆగిపోతున్నాయి.

నత్తలే నయం

అమృత్ పథకానికి సంబంధించి తాగునీటి ప్రయోజనాలను తొలి ప్రాధాన్యంగా గుర్తించారు. ప్రధానంగా సువర్ణముఖి నది ప్రక్షాళన, మురుగునీటిని మళ్లీ ప్రయోజనకరంగా మార్పు చేసుకోవడం, ఆఖరుగా.. ఉద్యానవన అభివృద్ధికి అవకాశం కల్పించారు. పథకం కోసం ఎంపిక పూర్తయి నెలలు గడుస్తున్నా మూడు విభాగాల్లోనూ ఒక్క పని కూడా ప్రారంభం కాకపోవడం గమనార్హం.

దాహార్తి తీరే దారేది

పట్టణంలో శాశ్వత తాగునీటి సరఫరాతో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. అందుకు గాను రూ.4.2 కోట్లు నిధులు విడుదల చేశారు. గతంలో రూ.20 కోట్లు వ్యయంతో శాశ్వత మంచినీటి పథకానికి వేసిన పైప్‌లైన్లు సరిగా లేకపోవడం, తరచూ సమస్యలు తలెత్తుతూ వస్తున్నాయి. తొట్టంబేడు మండలం తంగేళ్లపాళెం సమీపంలోని సమ్మర్‌స్టోరేజ్ నుంచి పురపాలక సంఘ కార్యాలయం వద్ద ఉన్న పంప్‌హౌస్ వరకు డీఐ పైప్‌లైన్లు వేయడం, అక్కడ నుంచి రాజీవ్‌నగర్ సంప్ వరకు పైప్‌లైన్ల ఏర్పాటుకు ఈ నిధులు వ్యయం చేయనున్నారు. ఇప్పటికి ఓ పర్యాయం టెండర్లు పిలిచి రద్దు చేశారు. మళ్లీ ఇప్పటివరకు టెండర్లు ఖరారు చేయకపోవడం గమనార్హం.

ఏదీ సువర్ణముఖి ప్రక్షాళన

రూ.26.8 కోట్లతో సువర్ణముఖి ప్రక్షాళన చేయాలని తలచారు. పట్టణ ప్రాంతాల్లోని మురుగునీరంతా పవిత్రమైన సువర్ణముఖి నదిలో కలవడం ద్వారా నదీ పరివాహక ప్రాంతం నానాటికి అధ్వానంగాను, మురుగునీటి మయంగాను తయారవుతోంది. ఈ పరిస్థితుల్లో సువర్ణముఖి నదిని ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పించారు. ఆ ప్రకారం.. నదికి రెండు వైపులా భారీ పైప్‌లైన్లను ఏర్పాటు చేయడం, మురుగునీరు చుక్క కూడా నదిలో కలవకుండా పట్టణ పరిసరాలను దాటించి అక్కడ నీటిని నిల్వ చేయడం, మురుగునీటిని పరిశుభ్రమైన నీరుగా మార్చే ప్లాంట్‌ను ఏర్పాటు చేసి.. అలా శుద్ధి చేసిన జలాలను పరిశ్రమలకు ఇవ్వడం, అవసరమైన మేరకు రైతులకు పంపిణీ చేయడం ఈ పనుల ముఖ్య ఉద్దేశం. పనుల నిర్వహణకు సంబంధించి డీపీఆర్(డీటైల్ ప్రాజెక్టు రిపోర్టు) పూర్తయినా ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదు.

పట్టించుకునేవారు లేకనే..

ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నెలలు గడుస్తున్నా.. అభివృద్ధి చేయించుకోవాలన్న ఆకాంక్ష లేకపోవడం వల్లే.. పనులు నానాటికి ఆలస్యమవుతున్నాయి. ప్రధానంగా ప్రజాప్రతినిధుల్లో ఉన్న వర్గ విభేదాలను అడ్డం పెట్టుకుని ఇలాంటి పథకాల నిర్వహణలో అధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. పథకాల నిధుల వ్యయం సంబంధిత సాంకేతిక బృందం ఆధ్వర్యంలోనే జరుగుతుంది. ఇక్కడి వాళ్లకు ఇందులో భాగస్వామ్యం ఉండదు.. పనుల్లో నాణ్యత క్రమాలు పాటించకుంటే ప్రత్యేక బృందాలు అంగీకరించే పనిలేదు. దీంతో ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరికి వారు తమకెందుకులే అన్న ధోరణితో మిన్నకుండిపోతున్నారు. సాంకేతిక బృందాలు అడిగిన నివేదికలు అందజేయడంలో ఆలస్యం చేయడం, ఒకటికి పది దఫాలు చెప్తే ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.

కనిపించని పచ్చదనం

రూ.90 లక్షలతో పచ్చదనం అభివృద్ధి చేయాలని తలచారు. పట్టణంలోని అయ్యలనాయుడు చెరువులో ఖాళీగా ఉన్న 8.67 ఎకరాల్లో పచ్చదనం అభివృద్ధి పరచడం కూడా అమృత్ పథకంలో భాగమే. ఇందుకు గాను పచ్చదనం విస్తరణకు రూ.49 లక్షలు కేటాయించారు. ఈ నిధులతో మొక్కల పెంపకం, ఉద్యానవనాలను అత్యంత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడం తదితర పనులు చేపట్టనున్నారు. మరో రూ.46 లక్షలతో వాకింగ్ ట్రాక్, చెరువుచుట్టూ ఆనకట్ట అభివృద్ధికి నిధులు వ్యయం చేయాలని నిర్ణయించారు. వీటికి టెండర్ల ప్రక్రియ జరిగినా ఇప్పటివరకు పనులు ఖరారు చేయకపోవడం గమనార్హం.

త్వరలో పనుల్లో పురోగతి

అమృత్ పథకం ద్వారా నిధులు మంజూరైనా పనుల్లో ఇప్పుడిప్పుడే పురోగతిని తీసుకువస్తున్నాం. తాగునీటి సమస్యకు సంబంధించి పనుల టెండర్లు తొలుత రద్దయింది. మళ్లీ టెండర్లు పిలవడం పూర్తయింది. త్వరలోనే పనులు పూర్తి చేసి రాజీవనగర్‌తో పాటు తదితర ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చేస్తాం. ఇక సువర్ణముఖి నది ప్రక్షాళనకు త్వరలోనే టెండర్లు పిలవనున్నాం. ఉద్యానవన అభివృద్ధి కోసం రెండు పనులకు టెండర్లు పిలిచాం. నాలుగైదు రోజుల్లో టెండర్లను ఖరారు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం.

- రవీంద్రారెడ్డి, కమిషనర్ (ఎఫ్ఏసీ), పురపాలక సంఘం

చంద్రన్న బీమా.. అందరికి ధీమా!

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: పేద కుటుంబాలకు ఆసరాగా నిలిచేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన చంద్రన్న బీమా పథకంలో కొత్తవారికి అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇది వరకే పథకంలో బీమా చేయించిన వారు ప్రమాదంలోగాని, సహజంగా కాని మరణించినా, అంగవైకల్యం పొందినా వారికి బీమా చెల్లింపులు చేస్తున్నారు. అర్హత కలిగి ఇంకా నమోదు చేసుకోని వారికి మరో అవకాశం కల్పించేందుకు సర్కారు చర్యలు చేపట్టింది. ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సంబంధిత అధికారులు సిద్ధం చేస్తున్నారు. తద్వారా జిల్లాలో మరో 2 లక్షల మందికి కొత్తగా బీమా సభ్యత్వం లభించనుంది.

పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఏ ఒక్కరికి ఆపద వచ్చినా ఆ కుటుంబ పరిస్థితి దయనీయంగా మారుతుంది. పెద్దదిక్కుగా ఉన్న వారు ప్రమాదం బారిన పడితే అలాంటి కుటుంబం చిన్నాభిన్నమవుతుంది. అలాంటి పరిస్థితిల్లో వారికి అండగా ఆర్థిక చేయూతనందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చంద్రన్న బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. బీమాసంస్థతో ఒప్పందం కుదుర్చుకుని, నిర్దిష్టమైన సాయం అందేలా ఏర్పాటు చేశారు. 2016 అక్టోబరు నుంచి పథకం అమల్లోకి వచ్చింది. దీనికి సంబంధించి విస్తృత ప్రచారం చేయడంతో పాటు అధికారులు, సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి అర్హులను పథకంలో సభ్యులుగా చేర్పించారు. ఒక్కో వ్యక్తి రూ.148 ప్రీమియం చెల్లించాల్సి ఉండగా, కేవలం రూ.15 నామ మాత్రపు రుసుం వసూలు చేసి, మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించింది. మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం పొందిన వారి కుటుంబాలకు నిర్ణీత మొత్తంలో ఆర్థిక సాయం అందుతోంది. పథకం అమల్లోకి వచ్చిన అనంతరం అర్హత కలిగిన వారు నమోదుకు నోచుకోలేదు. గడువు మీరిన వెంటనే నమోదు ప్రక్రియను ఆపేశారు. ప్రస్తుతం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పథకంలో అవకాశం కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మరోమారు చేర్పులు చేయాలని నిర్ణయించింది. అలాంటి వారిని గుర్తించి అంతర్జాలంలో నమోదు చేయాలని, వెలుగు సిబ్బందిని ఆదేశించారు. ఈప్రక్రియను పూర్తి చేయడానికి ప్రత్యేకంగా ఓ యాప్‌ను రూపొందించారు. ఇందులో గతేడాది చేపట్టిన సర్వే వివరాల ఆధారంగా ఎంత మంది ఇంకా అర్హులున్నారో తెలుస్తుంది. దీన్ని పూర్తిచేసి సమగ్ర సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. ప్రస్తుతం కొత్తగా ఆర్హుల సంఖ్య జిల్లాలో 2 లక్షల వరకూ ఉంటుందన్నది అధికారుల అంచనా. ఇప్పటికే గ్రామస్థాయిలో అధికారులు సిబ్బందికి తగు సలహాలు, సూచనలు చేసి సమాయత్తం చేస్తున్నారు. త్వరలో సర్వే ప్రారంభమవుతుందని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

పాపం.. 'పాపమ్మ'

మేనల్లుడి చేతిలో మేనత్త హత్య



హత్యకు గురైన పాపమ్మ



పాపమ్మను హత్య చేసిన నిందితుడు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఆస్తి కోసం.. పన్నాగం పన్ని.. సొంత మేనల్లుడే.. మేనత్తను శనివారం హత్యచేశాడు. అయినవాళ్లు ఎవ్వరూ దగ్గరకు రానున్నా.. నీ దగ్గర ముద్ద తిన్న పాశానికి నీకు బంధువు.. ఆత్మబంధువు నేనేనంటూ.. శునకం ఎంతో విశ్వాసంతో మృతదేహాన్ని వదలి వెళ్లలేదు. మానవత్వంలో.. మనుషుల కంటే.. మేమే మిన్నంటూ రుజువు చేసింది. స్థానికుల కథనం ప్రకారం... పట్టణంలోని పంచాయతీరాజ్ అతిథి గృహానికి సమీపంలో పాపమ్మ (65) నివసిస్తోంది. కన్నకొడుకు ఈమెను దూరంగా పెట్టడం, వృద్ధాప్యం కారణంగా అత్యవసర పరిస్థితుల్లో ఇంట్లోనే మూత్రవిసర్జన తదితర చేస్తూ ఉండటంతో అయినవాళ్లందరూ ఆమెను దూరంగా పెట్టారు. ఆమె చేస్తున్న దానిని భరించలేక ఆమె మేనల్లుడు చిన్నరెడ్డి తరచూ ఆమె పట్ల ఆగ్రహం వ్యక్తం చేసేవాడు. ఎలాగైనా ఆమె వద్ద ఉన్న ఇంటిపై ఆశపడ్డ అతను శనివారం రాత్రి పాపమ్మ నివసిస్తున్న ఇంటి వద్దకు వెళ్లి దిండుపెట్టి ఆమెకు శ్వాస రానీయకుండా చేసి, గొంతునులిమి హత్య చేసినట్లు పట్టణ సీఐ చిన్నగోవిందు వివరించారు. పాపమ్మ తమ్ముడు అంకయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్సై ప్రవీణ్‌కుమార్ కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. నిందితుడు చిన్నరెడ్డిని పోలీసులు అదుపులోనికి తీసుకుని విచారిస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లే సరికి.. మృతదేహం వద్ద అయినవాళ్లెవ్వరూ లేకుండా ఉండటం, అక్కడ ఓ శునకం విలపిస్తుండటం.. గుమికూడిన పలువురిని కళ్లుచెమ్మగిల్లేలా చేసింది.


దేశంలోని అన్ని రాష్ట్రాలు స్వచ్ఛత కోసం.. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పరితపిస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కోట్లాది రూపాయలను ప్రభుత్వాలు వెచ్చిస్తున్నాయి. అయితే ఏటా జరిగే వినాయక చవితి ఉత్సవాలలో మట్టి బొమ్మల వాడకం నానాటికీ తగ్గిపోతోంది. పర్యావరణానికి పూర్తిగా హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వాడకం ఎక్కువైపోతోంది. వినాయకుడు ప్రకృతి ఆరాధకుడు, మనం ప్రకృతికి వినాశనం కలిగించే పనులు చేయకూడదని తెలిసినా మిన్నకుండిపోతున్నాం. ఇది పర్యావరణానికి హాని కలిగిస్తుందని స్వచ్ఛందసంస్థలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో స్పందన మాత్రం శూన్యం. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ) విగ్రహాల నిషేధంపై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోకపోవడంతో వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారు. పర్యావరణాన్ని పూర్తిగా దెబ్బతీస్తున్నారు. దేశంలో స్వచ్ఛభారత్ ర్యాంకింగ్‌లో చిత్తూరు 367వ స్థానంలో ఉందంటే పర్యావరణంపై మనం తీసుకుంటున్న చర్యలు ఏమిటో ఇట్టే అర్థమవుతోంది. - వాల్మీకిపురం, న్యూస్‌టుడే

- కనుమరుగవుతున్న మట్టి విగ్రహాల సంప్రదాయం
- ఏటా పెరిగిపోతున్న ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వాడకం
- పర్యావరణానికి పొంచి ఉన్న పెనుముప్పు



మట్టి మాణిక్యం.. భవిత బంగారం

పర్యావరణానికి మంచిచేసే మట్టి వినాయకుడి విగ్రహం



వినాయకచవితి ఒకప్పుడు ఎంతో సంప్రదాయబద్ధంగా, నియమ నిబంధనలతో జరుపుకొనే పండుగ. నేడు సమాజంలో పెరిగిపోయిన నూతన పోకడలకు యువత పెద్దఎత్తున మొగ్గు చూపుతోంది. ఈ ప్రభావంతో సంప్రదాయాన్ని పక్కన నెట్టి పర్యావరణ కాలుష్యానికి తమవంతుగా దోహదపడుతున్నారు. జిల్లావ్యాప్తంగా సుమారు 25 లక్షల కుటుంబాల వారు, వినాయక ఉత్సవకమిటీలు ఏర్పాటుచేసే చిన్న, పెద్ద వినాయక విగ్రహాలను కలుపుకొని సుమారు 10 లక్షలు ఏర్పాటు చేస్తున్నారు. ఒకప్పుడు ఇవన్నీ మట్టి విగ్రహాలే. దశాబ్దకాలంగా పెరిగిన సాంకేతికతను అందిపుచ్చుకుని మట్టి విగ్రహాలను పక్కన నెట్టి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ)తో తయారు చేసి ఉత్సవాల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఈ విగ్రహాలకు మార్కెట్‌లో అత్యంత డిమాండ్ ఉండటంతో వ్యాపారస్థులంతా ఏటా రూ.కోట్లకు కోట్లు సంపాదిస్తూ.. జేబులు నింపుకుని పర్యావరణానికి తూట్లు పొడుస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారుల చర్యలు శూన్యం.

రూ.కోట్లలో పీవోపీ బొమ్మల విక్రయాలు

జిల్లాలో ఏటా వినాయక చవితి ఉత్సవాల్లో సుమారు రూ.10 కోట్లకు పైగా వినాయక బొమ్మల విక్రయాలు సాగుతున్నాయి. కర్ణాటకలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మల విక్రయాలను ఆ ప్రభుత్వం నిషేధించడంతో సరిహద్దులోని చిత్తూరు జిల్లాలో ఈ ఏడాది వాటి విక్రయాలు రెట్టింపు అయ్యాయి. ఈ లెక్కన ఈ సంవత్సరం సుమారు రూ.20 కోట్లకు పైగా నిషేధిత వస్తువుల విక్రయం జరిగినట్లే.

పీవోపీ విగ్రహాలతో నష్టాలెన్నో..

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌లో జిప్సం, గంధకం, మెగ్నీషియం వంటి హానికర రసాయనాలు ఇమిడి ఉన్నాయి. ఇలాంటి రసాయనాలతో తయారు చేసే వినాయకుడి విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేస్తే ఈ బొమ్మ నిదానంగా నీటిలో కరిగి నీటిలోనూ, మట్టిలోనూ ఉన్న స్వచ్ఛతను పూర్తిగా ఈ రసాయనాలు దెబ్బతీస్తాయి. తద్వారా నీరు, భూమి కలుషితమై జలవనరుల నాణ్యత తగ్గడంతో పాటు మనుషులపైనే కాకుండా ఇతర జీవజాలంపై కూడా చెడు ప్రభావం పడుతుంది. నీటిలో విష, రసాయన వ్యర్థాలు కలవడం వల్ల ఊపిరితిత్తులతోపాటు చర్మ, రక్త, క్యాన్సర్, కంటి సంబంధిత ఇతర వ్యాధులు వస్తాయి. దీంతో పాటు జలరాశులైన చేపలు, కప్పలు ఇతర జీవాలన్నీ చనిపోయే అవకాశం ఉంది. ఈ రసాయనాలు భూమిని కలుషితం చేస్తున్నాయి. మనుషులు చెరువుల్లో స్నానాలు ఆచరించినా, ఈత కొట్టినా చర్మవ్యాధులు వస్తాయి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మలకు వాడే కృత్రిమ రంగులలో కాడ్మియం, పాదరసం, ఆర్సెనిక్, తగరం, కర్బన్ వంటి రసాయనాలు ఉండటం వల్ల ఇవి నీటిలో కరిగి భూగర్భజలాలను కలుషితం చేస్తాయి. తద్వారా మనం వినియోగించే నీరు విషపూరితమై రోగాలబారిన పడాల్సి వస్తుంది. ఒకనాడు స్వచ్ఛమైన నీటికి, మత్స్యసంపదకు నిలయంగా ఉన్న చెరువులు, నేడు వ్యర్థాలకు నిలయంగా మారాయి.



☛ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, వాటికి వాడే రంగుల వల్ల పర్యావరణానికి హాని కలిగి ఆరోగ్యపరంగా మనకు తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయి. ఈ రసాయనాలు భూమిలో ఇంకి జలవనరులు విషపూరితం అవుతాయి. ఈ నీటిని తాగిన మూగజీవాలు, మనషులు వ్యాధులబారిన పడతారు. ఇంతటి హాని చేసే అలాంటి విగ్రహాలను, రసాయనాలను, రంగులను వాడరాదు. ప్రతిఒక్కరూ మట్టి వినాయకుడి బొమ్మలను వాడాలి. అవికూడా చిన్నపాటి సైజులో ఉండాలి. పండుగ ఉత్సాహంగా. . పర్యావరణం దెబ్బతినకుండా జరుపుకుందాం.

- డాక్టర్ బాలహుస్సేన్‌రెడ్డి, శాస్త్రవేత్త, కో-ఆర్డినేటర్, కృషివిజ్ఞానకేంద్రం, కలికిరి



ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసి అమ్మకానికి పెట్టిన వినాయకుడి విగ్రహాలు

పీఓపీ నిషేధం అమలయ్యేనా..?

- ఈసారీ ప్రకటనలకే పరిమితమా..
- అధికారులు ఆదమరిస్తే భవిష్యత్తు అంధకారం

జీవకోన(తిరుపతి), న్యూస్‌టుడే : జిల్లావాసులకు వినాయకచవితి పండుగ రూపంలో మరో ఉపద్రవం కూడా వచ్చిపడనుంది. లాభార్జనే ధ్యేయంగా వ్యాపారులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ)తో తయారు చేసిన విగ్రహాలను విక్రయించేందుకు సంసిద్ధులవుతున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్నిచ్చే పీఓపీ విగ్రహాలను మార్కెట్లో విక్రయించి జేబులు నింపుకోవడానికి సిద్ధం చేసుకుంటున్నారు. జనం సంక్షేమాన్ని పక్కన పెట్టి పరాయి రాష్ట్రాల వ్యాపారులు చేస్తున్న దందాకు గేట్లు తెరచుకోబోతున్నాయి. ఏళ్లుగా సంప్రదాయ పద్ధతుల్లో బొమ్మలు తయారుచేసి విక్రయిస్తున్న కళాకారులు పీఓపీ విగ్రహాల పోటీని తట్టుకోలేక నష్టాల ఊబిలో కొట్టుమిట్టాడే పరిస్థితులు నెలకొన్నాయి. పీవోపీ బొమ్మలను విక్రయించకుండా అడ్డుకోవలసిన పాలనా యంత్రాంగం మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోంది.



తిరుపతి సమీపంలో రేణిగుంట రోడ్డులో తయారుచేస్తున్న ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు

అమలులోనే లోపాలు

విగ్రహాల తయారీలో పీఓపీ వాడకంపై నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ అమలుకు మాత్రం నోచుకోవడంలేదు. గత రెండేళ్లుగా జిల్లాలో పీఓపీ విగ్రహాల తయారీ కానీ, విక్రయించడంకానీ చేయరాదని జిల్లా పాలనా యంత్రాంగం నుంచి పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారే కానీ, ఒక్క విగ్రహాన్ని కూడా చెరువు వద్దకు రానీయకుండా అడ్డుకోలేకపోతున్నారు. నగరాలు, పట్టణాల్లో విక్రయాలను ఆపలేకపోతున్నారు.

అధికారులు స్పందించాలి..

మైదాపిండి, పేపర్, చాక్ పౌడర్, మట్టితో తయారు చేసే బొమ్మలతో పర్యావరణానికి, చెరువులకు ఏమాత్రం నష్టం కలగదు. నీటిలో సులభంగా కరిగిపోయే బొమ్మలు, రంగుల కారణంగా ఎలాంటి సమస్యా రాదు. పీఓపీ విగ్రహాల కారణంగా పర్యావరణం దెబ్బతినడంతోపాటు, చెరువులు కూడా పూడిపోతున్నాయి. రసాయనాలతో తయారయ్యే పీఓపీ బొమ్మలు ప్రజాశ్రేయస్సుకు ఏమాత్రం మంచిదికాదు. ఇప్పుడు మార్కెట్లో పీఓపీతో విగ్రహాలనే ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి వచ్చిన కొంతమంది వ్యాపారులు ఈ విగ్రహాలనే తయారు చేసి, విక్రయిస్తున్నారు. ఇది సంప్రదాయబద్ధంగా మట్టిబొమ్మలను తయారు చేసి విక్రయించే వ్యాపారులకూ తీవ్రమైన నష్టం కలిగిస్తోంది. త్వరలో వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్నందున అధికారులు స్పందించి పీవోపీ విగ్రహాల తయారీ, విక్రయాల నిషేధాజ్ఞలు అమలు చేయాలి. చెరువులను కాలుష్య కారకాల నుంచి కాపాడాలి.



☛ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వాడకుండా ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మట్టిబొమ్మల వాడకంపై గత ఐదేళ్లుగా మేము కరపత్రాలు పంపిణీ చేస్తున్నాం. అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. పర్యావరణానికి హాని చేస్తున్న ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయనిక రంగులు వాడేవారిపై కఠినచర్యలు తీసుకోవడంమే కాకుండా కేసులు నమోదు చేయాలి. ప్రభుత్వమే మట్టిబొమ్మలను ఉచితంగా పంపిణీచేసి చేతి వృత్తులవారి కుటుంబాలను ఆదుకోవాలి.

- ప్రభుచరణ్, జనవిజ్ఞానవేదిక మండల అధ్యక్షులు, వాల్మీకిపురం



వినాయకసాగర్‌లో గత ఏడాది నీట మునగని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు.. పర్యావరణ విధ్వంసానికి నిలువెత్తు సాక్ష్యమిది..



ముక్కంటి దర్శనానంతరం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.వి.భట్‌కు వీడ్కోలు పలుకుతున్న అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు

ముక్కంటి సేవలో హైకోర్టు న్యాయమూర్తి భట్

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఉమ్మడి తెలుగు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.వి.భట్ శనివారం ముక్కంటి దర్శనార్థం వచ్చారు. కుటుంబ సభ్యులతో వచ్చిన ఈయనకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజాది కార్యక్రమాలు చేయించారు. ఈయనకు ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు గురవయ్యానాయుడు, ఈవో భ్రమరాంబలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయన తిరిగి వెళ్తూ.. సన్నిధివీధిలోని వసంత మండపం వద్ద కుమారస్వామికి నిర్వహించే వసంతోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక న్యాయమూర్తులు అర్చన, సంధ్యారాణి, శ్రీకాంత్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు జయగోపాల్, ప్రమీలమ్మ, సంబంధం గురుకుల్, ఆలయ ఏఈవో మోహన్ తదితరులు పాల్గొన్నారు.

THE EENADU WAY CLASSIFIEDS

AGRIBUSINESS



FURNITURE

Poultry కోళ్లలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

MUSHROOMS

ఫ్రెష్ పుట్టగొడుగుల డీలర్‌షిప్. మష్రూమ్స్ పెంపకం ద్వారా రోజూ ఇంట్లో పనిచేస్తూ 10 వేలు ఆపై ఆదాయం. శిక్షణ ఇచ్చి మష్రూమ్స్ కొంటాం. విత్తనాలు లభించును. ✆ 9966158007.

AUTOMOTIVE



MURALI CARS. Swift- 10, 11, Swift Dizir- 09, 10, 12, Vista- 10, 11, Innova- 06, 09, Tavera- 06, 07, Maruthi 800 అన్నిరకాల కార్లు అమ్మబడును & కొనబడును. ✆ 98492 44563.

VEHICLES FOR SALE

AUDI-Q7-12, XUV 500- 14, Swift Dzire- 09, SX4- 11, Captiva- 08, Duster- 13, Honda CRV-05, Qualis-03, Scorpio- 05. For Any Luxury Cars. ✆ S.S.Balaji, Chittoor. ✆ 98491 82444, 08572- 226449.


BUSINESS SERVICES



GST CDSL Approval/ GST Suvidha కేంద్రాలకు చిత్తూరు జిల్లా ఏరియాలవారీగా Franchisees ఇవ్వబడును. ✆ 91778 00021.

టేకుడితో దివాన్లు, మంచాలు, ఫర్నీచర్స్ కొనుట/ తయారుచేయుట/ అమ్ముటలో అనుభవం గల పురుషులు పార్ట్‌నర్‌గా కావలెను. (or) పనికి కావలెను. తిరుపతి. ✆ 94932 35713.

WANTED DEALERS / AGENTS



తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్ముట ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

అల్కలైన్ వాటర్ ప్యూరిఫైడ్ డిస్ట్రిబ్యూటర్స్ AP లో కావలెను. జిల్లా స్థాయి డిస్ట్రిబ్యూటర్స్ ఎంపిక ఈ నెల 20న విజయవాడలో జరుగును. ఆసక్తి కల్గిన వారు సంప్ర॥ 7331125333

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

Forex, Bit Coin ట్రేడింగ్ నందు మీ సొంత అకౌంట్‌లో పెట్టుబడి పెట్టండి మంచి ఆదాయం పొందండి. సంప్రదించండి. ✆ 9704809407.

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

శ్రీవారి క్యాండిల్స్: మైనపు వత్తులు తయారుచేసి రోజుకు 1,000/- దాకా సంపాదించుకోవచ్చు. అచ్చు, మైనము మేమే ఇస్తాము. క్యాండిల్స్ మేమే కొంటాము. TPT. ✆ 83743 75503, 97005 78299.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

కంచి, ఆరణి, ఉప్పాడ, ఇక్కత్, గద్వాల్, కలకత్తా వర్క్స్, నైటీస్, పెట్టీకోట్స్, లెగ్గిన్స్, చుడీస్, రేమండ్స్, లినెన్స్, e.t.c. మ్యానుఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు. మహంకాళి టెంపుల్ Sec-Bad. ✆ 8498900930

అనంతపురంలో రన్నింగ్‌లో ఉన్న స్కూల్ కొరకు పార్ట్‌నర్స్ కావలెను ఖచ్చితమైన ఆదాయం, సురక్షితం సంప్రదించండి Ph: 8125806073

మీ ఇంట్లోనే ఉంటూ రో॥ 1000/- to 1500/- సెటప్, ఎల్.ఈ.డి, మొబైల్ బాడి, పేపర్‌ప్లేట్స్, క్యాండిల్, వివరాల కొరకు మీ పేరు, అడ్రస్ SMS చేయండి. కల్యాన ఎంటర్ ప్రైజెస్ 8510998157/ 315

ప్రపంచప్రఖ్యాతిగాంచిన 100% ఆర్గానిక్ Alovera (కలబంద) ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి జిల్లా అంతటా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. (No Investment) ✆ 90000 30040.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడీలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908703866

FOR SALE

నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేటలో మినరల్స్ మిల్లులోని మిషనరీ అమ్మకమునకు కలదు. సంప్రదించవలసిన సెల్ నెం: 93933 20240

కొత్తవి, వాడనవి టైలరింగ్ జాక్ FK కరెంటుతో నడుపు మిషన్ రూ.16,000, రాజ్ ఓవర్‌లాక్ మిషన్ రూ.5,000, కత్తెర్లు, ఆల్ట్రా వర్క్స్ అమ్మబడును. తిరుపతి. ✆ 94932 35713.

COMPUTER



కంప్యూటర్లు, ల్యాప్‌టాప్స్, ప్రింటర్లు, మానిటర్లు సర్వీసింగ్ చేయబడును. బిల్లుంటే కొనబడును. కొత్తవి 1 సం॥ వారంటీతో, పాతవి (3నెలల వారంటీతో 8 వేల నుండి కలవు) ఉద్యోగస్తులకు 50% ఇన్‌స్టాల్‌మెంట్, (పాత ధరలకే) S.V.కంప్యూటర్స్ ✆ 73967 55495.

"సెకండ్స్" ల్యాప్‌టాప్స్ 8 వేల నుండి కలవు. 3 నెలల వారంటీతో పాతవి రిపేర్ చేయబడును. ఎక్స్ఛేంజి, కొనబడును. S.V.కంప్యూటర్స్, తిరుపతి. ✆ 73967 55495.

COMPUTER EDUCATION



DCA (BASIC) DTP, C, C++, Tally కంప్యూటర్ కోర్సులు నెలకు అందుబాటు ఫీజులతో నేర్పబడును. Hindu Infotech, C/o. Hindu Type & Shorthand Inst. Tilak. TPT. ✆ 98495 05075.

SSCT కంప్యూటర్ శిక్షణ. Govt. Regd. FREE: DCA, PGDCA (Lab Fee Only). రెగ్యులర్: DTP, Tally, స్పోకెన్ ఇంగ్లీష్ etc. Cont: 663, భవానీనగర్, తిరుపతి. ✆ 94407 06077.

EDUCATION



JOIN DIRECT Final Year & Complete your course for Discontinued Students only 10th / 12th all Degree, Dip, B.Tech - UGCitys. ✆ 96000 37090, 98855 34311.

SPOKEN ENGLISH

FREE SPOKEN English Training Starts on 21st August for Admission Cont: Adroit Language Theatre, Prakasam Road, TPT. ✆ 77996 03405.

ఇంగ్లీష్, హిందీని తెలుగులాగే మాట్లాడాలనే మీ కోరికను కేవలం ఒకే ఒక నెలలో SFU (USA) + TST టెక్నాలజీ ద్వారా మీ ఇంటి/ ఆఫీస్ వద్దనే నేర్పించగలం. TPT. ✆ 99517 74479.

COACHING CENTRES

Sashira Animation మల్టీమీడియా కోర్స్ అన్ని సాఫ్ట్‌వేర్ ఉచితంగానే నేర్పించబడును. ఉచిత వసతి కల్పించబడును. ✆ 96669 12244, 72888 77704.

REAL ESTATE



ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ తిరుపతి మరియు పరిసరప్రాంతాలలో 1 BHK, 2 BHK, ఇండిపెండెంట్ హౌస్, డూప్లెక్స్ హౌసెస్, Open ప్లాట్స్ కలవు. ప్లాట్స్ కొనాలన్నా, అమ్మాలన్నా సంప్ర॥ ✆ 86889 65624, 90590 07007.

FLAT FOR SALE

TIRUPATI RELIANCE Mart Backside, Near RTC Bus Stand, Indralok Apartment, 3 BHK, 1367 Sft. Flat No.104 for sale. ✆ 81797 23362.

3 BHK, Flat No.508, Annamaiah Towers, Yadava Colony, Tirupati. Few Plots for Sale at MKR Layout, Near Yogananda Engg. College, Renigunta. ✆ 96766 51538, 77805 75227.

రాజధానికి ఏరియాలో N.H.5 ప్రక్కన I.T.HUB, హ్యాయ్‌లాండ్‌కి అతి సమీపంలో 2BHK, 3BHK అన్ని వసతులతో కలిగిన డీలక్స్ ప్లాట్స్ కలవు. ✆ 93930 64363

PUTTUR, NGO Colony, Hari Towers నందు 2 Bedroom అపార్ట్‌మెంట్‌లో ప్లాట్ అమ్మబడును. Con: మధు- 97016 69990.

తిరుపతి ఆంధ్రాబ్యాంకు కాలని S.S.Paradise నందు Flat No.303, నార్త్ ఫేసింగ్, 1,258 Sq.ft. అమ్మబడును. & 503 North Facing బాడుగకు ✆ 97016 62345.

READY TO OCCUPY. 3 BHK Delux Flats for Sale. Front 80 ft. Road, Tirupati. Very near to Chennai & Bangalore Highway. ✆ 85559 75805.

తిరుపతి, రామతులసి కళ్యాణమండపం ప్రక్కన Sun Shine అపార్ట్‌మెంట్‌నందు 2 BHK ప్లాట్లు అమ్మకమునకు (Ready to Occupy) సిద్ధముగా ఉన్నవి. ✆ 90008 00710.

తిరుపతి డి.ఆర్.మహల్ రోడ్ దగ్గర గ్రీన్‌పార్క్ అపార్ట్‌మెంట్ నందు Block No.6, Flat No.203, Wood Workతో ఉత్తరముఖం గల 1250 Sft. గల త్రిబుల్ బెడ్‌రూమ్ హౌస్ అమ్మబడును. ✆ 93936 20304.

తిరుపతి కేశవాయనగుంట సత్యసాయిబాబా గుడి దగ్గర GMR Residency (New) నందు 2 BHK & 3 BHK Flats అమ్మకమునకు కలవు. ✆ 99000 41111.

HOUSE FOR SALE

4 Independent, 1 BHK Portions Pillar Construction for Sale. C.S.R. Colony, Tirupathi Car Parking. ✆ 99086 33375/ 95387 06583.

HOUSE AND Plot East Face for Sale at Somala Mandal, Bazaar Street. ✆ 96187 91369, 94926 58937.

తిరుపతి 3 BHK Duplex House for Sale. Wood Work 80 Ankanam. N/E Corner. Ready to Occupy. 2,500/- Sq.ft. Built up. ✆ 90003 00690, 93480 56789.

తిరుపతి జయనగర్ లక్ష్మీపురం సర్కిల్‌వద్ద ఇండిపెండెంట్ హౌస్ G+2 - 26 అంకణములు & శివజ్యోతినగర్‌నందు 60 అం॥ (NF) ప్లాట్ అమ్మబడును. ✆ 90003 00690.

రేణిగుంట ఇల్లు అమ్మబడును. మానస సరోవర్ హోటల్ దగ్గర, 25 feet సిమెంట్ రోడ్డుకు West Face 15 x 40 = 16 1/2 అం॥ రేకుల ఇల్లు అమ్మబడును. ✆ 98481 66308, 80741 21101.

తిరుపతి బస్టాండ్‌కు దగ్గరలో HERO షోరూంకు ఎదురుగా తిరుపతి టెంపుల్ టౌన్ గేటెడ్ కమ్యూనిటి నందు విల్లా అమ్మకమునకు కలదు. సంప్ర॥ 91337 37755.

LAND FOR SALE

7 Acres Industrial Land for Sale Level Land with Good Water. 9962403200.

తిరుపతి రూరల్, కుంట్రపాకం గ్రామంనందు (తిరుపతి బస్టాండ్ 5 కి.మీ. దూరంలో) రోడ్డు ప్రక్కనే 3 ఎకరాల 4 సెంట్లు వ్యవసాయభూమి అమ్మకమునకు కలదు. ఎకరా 1 కోటి. ✆ 99890 42233.

PLOT FOR SALE

DTCP Approved New Layout Open Per Sq 630/- Chennai @ ARani Bazar Nr on NH5, RMK, TJS Colleges @ 4Km. 09176659235

3KM From Busstop 200 Sqyr 3KM T.T.D Thirupathy Devastanam Trichanoor Road. Opp Marg School. ✆ 7093627720/ 7075035554

తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, IIT, SKIT, IISER లకు, ప్రపోజ్డ్ త్రికోణం 4 ట్రాక్ రోడ్డుకు అతి దగ్గరలో 150 చ॥గ (37.5 అంకణాలు) ప్లాట్ 3.33 లక్షలకే. శ్రీనివాస్ Ph: 9348012357

తిరుపతి IIT, IISER హైవేకు ఆనుకొని పూర్తిగా అభివృద్ధిపరిచిన, తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు అనువైన అప్రూవ్డ్ ప్లాట్లు తక్కువ ధరకే. ✆ 98480 24768.

రంగంపేట శ్రీవిద్యానికేతన్ ఇంజనీరింగ్ కాలేజ్ వెనుక రామిరెడ్డిపల్లినందు 90 అం॥ గల ఈస్ట్ ఫేసింగ్, 60 Feet రోడ్‌కు ఆనుకుని ఉన్న ప్లాట్ అమ్మబడును. ✆ 94411 47933.

పెరుమాళ్ళపల్లి, తిరుపతిరూరల్ పద్మావతి గార్డెన్స్-2 వెంచర్ నందు ప్లాట్ నెం: 192లో 50 అంకణములు అమ్మబడును. ✆ 77804 77640, 98663 75840.

హైదరాబాద్ హయత్‌నగర్ (మం॥)లో జనచైతన్య, శ్రీమిత్ర, మైత్రివనం, సైబర్‌సిటీ, స్ఫూర్తిసిటీ, తొర్రూర్, కొహెడ, రామదాస్‌పల్లిలో ప్లాట్లు కొనబడును. ✆ 9951021049/ 9394897637.

SITE FOR SALE. Plot No.B57. Area 600 Sq.Yds. (150 Ankanams) at Nalanda Nagar (Tummalagunta) Teachers Colony, TPT. Con: ✆ 098490 27856, 097403 82403.

TIRUPATI OLD Tiruchanur Road, KVP Residency ప్రక్కన 3461 Sq. ft. గల కమర్షియల్ ప్లాట్లు అమ్మకమునకు కలదు. ✆ 98663 00339.

వేమూరులో ప్లాట్లు: వేమూరు గ్రామానికి ఆనుకొని 45 x 100 (125 అం॥లు) గల తూర్పుముఖం ప్లాటు 16 లక్షల 90 వేలకే (16,90,000). సం॥ 94943 68975, 98660 61707, 80993 01204.

తిరుపతిసిటిలో Independent Single & Double Bedroom Houses with 5 KM Distance. ✆ 70970 00137.

తిరుచానూరులో Independent House & అప్పలాయగుంట మెయిన్‌రోడ్ కాయం విలేజ్‌లో TUDA Approval ప్లాట్స్ సేల్స్‌కు కలవు మరియు House కావాలన్నవారికి Construction చేసి ఇవ్వబడును. ✆ JRT Group, 88970 12799.

చిత్తూరునగరం బస్టాండ్‌కి 2 కి.మీ. లోపల 30 అడుగుల రోడ్డు కలిగిన వెంచర్‌నందు 30 x 40 ప్లాట్లు అమ్మకమునకు కలదు. ✆ 90302 47061.

ఏర్పేడు, వెంకటగిరి రోడ్డులోని మొదటి లే అవుట్ శ్రీసమేధ గ్రీన్ సిటీలో IIT కి ఎదురుగా TUDA అప్రూవ్డ్ Owner ప్లాట్స్ E & W face గల రెండు ప్లాట్లు అమ్మబడును. ✆ 90004 74788.

తిరుపతి- చంద్రగిరిరోడ్డులోని తాటితోపు దగ్గర గేజిటెడ్ ఆఫీస్ కాలనీనందు Plot No.202 ను అమ్మబడును. ✆ 94413 94191, 0877- 2230595.

తిరుపతి, గొల్లవానిగుంట ఎలక్ట్రిసిటీ బోర్డు లేఅవుట్‌నందు 33 1/4 x 54 చ.అడుగులతో Plot No.20 South Face తుడా ఫైనల్ అప్రూవల్ ప్లాట్ అమ్మబడును. ✆ 76610 76056.

తిరుపతిలో కమర్షియల్ ప్లాట్స్ 500 అ., 1100 అ, 400 అ, 135 అ, 250 అ, 2000 అ, 3 ఎక. AIR బైపాస్, కరకంబాడి, తిరుమల బైపాస్ రోడ్డుయందు అమ్మకమునకు & JV కి కలవు. ✆ 90003 00690, 93480 56789.

తిరుపతి ఎయిర్‌పోర్టుకు అతి సమీపంలో మొబైల్ & ఎలక్ట్రానిక్ హబ్‌కు చేరువలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో తుడా అప్రూవల్ ప్లాట్లు అమ్మకమునకు కలవు. ✆ 91337 37755.

LEASE / RENT


తిరుపతి రేణిగుంట మెయిన్‌రోడ్డునందు 2,400 Sft. కమర్షియల్ బిల్డింగ్ గ్రౌండ్‌ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ అద్దెకు ఇవ్వబడును. షోరూం, ఆఫీసులకు అనువైనది. ✆ 98491 88859.

CHITTOOR- RCC Building. Construction Area 9,000 Sft. Open Place 8,000 Sft. with Compound Wall. Suitable for Function Halls, Schools, Hostels & Godowns @ Santhapeta, Chittoor. Call: 94917 80348, 94409 58514.

WANTED

చిత్తూరు కార్పొరేషన్‌లో 2/3 కి.మీ. దూరంలో 10 ఎకరాల భూమి అగ్రి/ నాన్ అగ్రికల్చర్‌గానీ, లీజుకోసం కావలెను. సం॥ 73868 70440, 73869 99417

TOLET



3 BHK In 4th Floor, Lift, Car Parking, 24 Hrs. Water. Very Near to RTC Bus Stand & Railway Station. Con: 94405 82105, 94411 32348.

2 BEDROOM House in 2nd Floor, Near Iskon Temple, Tirupati. 24 Hrs. Water Supply. Rent: 10,000/-. ✆ 98498 68902.

1500 Sq.ft. Space for Coaching Centers, Consultants, etc. on Prakasam Road, TPT. Less Advance & Rent. Call: ✆ 88861 19946.

TIRUPATI R.S.STREET, 1st and 2nd Floor 1600 Sq.ft. Tolet for Commercial, Offices/ Agencies. Cont: ✆ 94933 70177.

2 BHK New House for Vegetarians, 24 Hrs. Water. 1/2 KM from Kapilatheertham, Near Alipiri Road, Divyaramam. ✆ 94401 72884.

శ్రీనివాస్ అపార్ట్‌మెంట్‌లో అగ్రికల్చర్ కాలేజ్ దగ్గర GO's కాలనీలో 100% వాస్తుతో అన్ని వసతులతో 2 BHK (4 కొత్త ఫ్లాట్స్) బాడుగకు కలవు. (చంద్రగిరి మెయిన్ రోడ్డు). ✆ 93966 16667, 96186 16931.

తిరుపతి, రెడ్డి & రెడ్డి కాలనీలో V.V.ప్లాజా అపార్ట్‌మెంట్‌నందు 308, నార్త్ ఫేస్, 2 BHK ప్లాటు బాడుగకు కలదు. With Car Parking సౌకర్యం కలదు. ✆ 88855 99221, 95020 34265.

M.R.PALLI IOB ప్రక్కన North Face Building 2,000 Sft. కలదు. Offices, Godowns, Distributors, Agenciesకు బాడుగకు ఇవ్వబడును. ✆ 91002 37356, 94901 08303.

తిరుపతి లక్ష్మీపురం, ఆర్.కె.నాయుడు కాంపౌండ్‌నందు తూర్పుముఖం 4 బెడ్‌రూమ్ డూప్లెక్స్ హౌసెను గెస్ట్‌హౌస్, ఆఫీస్ (or) హౌస్‌లకు బాడుగకు ఇవ్వబడును. ✆ 91219 45130.

తిరుపతి కె.టి.రోడ్, ద్వారకానగర్‌నందు 7,500 P.M. 900 చ॥అ. 2 Bed. 100% వాస్తు, బోరు + తె.గంగ నీటివసతి గల 2nd Floor ఇండిపెండెంట్ పోర్షన్ బాడుగకు. ✆ 88595 05075.

తిరుపతి బస్టాండ్‌కు చేరువలో హీరోషోరూంకు ఎదురుగా తిరుపతి టెంపుల్‌టౌన్ గేటెడ్ కమ్యూనిటీనందు 3 Bedroom హౌస్ బాడుగకు ఇవ్వబడును. ✆ 91337 37755.

తిరుపతి కె.టి.రోడ్డు ఆంధ్రా బ్యాంకు నార్త్ సైడ్ అపోలో మెడికల్ షాపు వెనుక 600 చ॥అ॥ భవనం & చిన్న రూమ్స్ బాడుగకు కలవు. ✆ 98664 22757, 77029 17407.

తిరుపతి నరసింహతీర్థం రోడ్ మహతి దగ్గర G+5 (16800 Sft) 40 ఎగ్జిక్యూటివ్ PG రూమ్స్, అటాచ్డ్ బాత్‌రూం, లిఫ్ట్, పార్కింగ్, మినరల్ వాటర్, జనరేటర్, సోలార్ వాటర్ హీటర్ సౌకర్యాలతో అద్దెకు ఇవ్వబడును. ✆ 99499 29883, 98490 96613.

చంద్రగిరి క్రొత్తపేటనందు 24 గంటలు నీటివసతి కలిగిన డబుల్ బెడ్‌రూం ఇల్లు అద్దెకి ఇవ్వబడును. కారు సదుపాయం కూడా కలదు. ✆ 94903 62354.

తిరుపతిలో ఇండ్లు, ఆఫీసులు, గోడౌన్‌లు, షాపులు, గెస్ట్‌హౌస్‌లు బాడుగకు కావాల్సినవారు/ ఇవ్వదలచినవారు సంప్ర॥ ట్రిపుల్ కన్సల్టెన్సీ, తిరుపతి. ✆ 99499 06584.

JOBS



Wanted BPO Call Center Executives Telugu & Kannada Qualification: +2 to any Degree. Age: Min 21 Years. Good Salary with Good Incentive. Adrs: No.11-46/2, Renigunta Main Road, Near Cotton Mill, Tirupati- 517501 Cnt- 7288880044

WANTED 1. Office Asst. (M/F) with Basic Computer Knowledge. 2. Male Candidates for Working in Factory. Qua: With (or) Without ITI. Chittoor. ✆ 94407 60621.

Wanted Exp.Sales Executives for Industrial Lubricants/ Products. 2 Wheeler Must. Email: hpclcfa@gmail.com, Ph: 9445677000/ 9444410207.

COLLECTION BOYS Having 2 Wheeler with a Guarantor Needed immediatly work in Tirupati. Good Salary & Incentives be given. Con: Galaxy Medical Distributers, 500C, Irla Nagar, Tirupati. ✆ 99497 60077, 80080 03501.

Startup IT Company is Looking for the Following for Tirupathi. IT developers with PHP and SQL Developers. Office Manager with Marketing experience with Degree Qualification (Female only) Please Contact : newcosys@gmail.com (or) Whatsup : +91 7349111999.

WE ARE Looking for a Good Looking Young Female Marketing Executive with Good Communication Skills at TPT. Attractive Sal. ✆ 91331 33302.

WANTED TYPIST (Girls Only) Nursing and OT Staff. Shanvi Diagnostics, Besides Chandana Ramesh Shopping Mall, Bhavani Nagar, TPT. ✆ 96424 95761, 93922 60006.

Wanted Delivery Executives Salary 9000 to 14000 Requirements Android Phone & Driving Licence Contact: 8886699700

WANTED: EXPERIENCED Candidates HR & Marketing Executives, Sales Manager (MBA), Accountants (M.Com/ MBA), Receptionist (PG), Office Boy (Inter). Genpath Consultants, Balji Colony, Tirupati. genpath-suresh@gmail.com ✆ 91779 66788.

WANTED ACCOUNTANTS/ Audit Assitants. Qua: B.Com., M.S. Office. Exp: Accounting/ Tally. Cont: Rao & Associates, Auditors, #17-492, Chittoor. Mobile: 98662 33411, 94402 70087.

తిరుపతి ఎయిర్‌పోర్ట్ లోపల గల ట్రావెల్స్‌నందు పనిచేయుటకు బ్యాడ్జ్ మరియు లైసెన్స్ కలిగిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ 98850 19987, 73302 49133.

చిత్తూరు జిల్లాలో డోర్ డెలివరి చేయుటకు Cash & Carry Executives కావలెను. బైక్ మస్ట్. ✆ 96521 81492, 85208 91943.

ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్స్‌కి లోన్స్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్, ఏజెంట్స్ కావలెను. P/F టై. Sal./ కమీషన్ బేస్. ✆ 94944 86489, 94901 03140.

అతితక్కువ సమయంలో ఎక్కువ సంపాదించే క్రమంలో జీవిత బీమా ఏజెన్సీ కొరకు సంప్ర॥ AKCS రెడ్డి, LIC of India. జీతం + కమీషన్. ✆ 98490 91300.

తిరుచానూరు కుర్‌కురే, లేస్ గోడౌన్‌నందు పనిచేయుటకు Tallyలో అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cont: ✆ 98665 82589.

స్వర్ణ పాలు, పెరుగు కొరకు తిరుపతినందు డీలర్లు కావలెను. అన్ని శుభకార్యములకు స్వర్ణ పాలు, పెరుగు సప్లయి చేయబడును. మురళి 98858 11074, 94411 83007.

శ్రీబాలాజీ ఉడ్‌సైడ్ A/c రెస్టారెంట్, SVC ఏరియా, తిరుమలనందు క్యాషియర్స్, కెప్టెన్స్, వెయిటర్స్, క్లీనర్స్ కావలెను. ✆ 90002 02795, 94402 77720.

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. ఊ 13 - 18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. Q: 10th to P.G. బైక్ సౌకర్యం కలదు. (M/F). 7097123016, 7097723016.

WANTED NURSES & Pharmacist for Chinnari Hospital, Abbanna Colony, Tirupati. Cont: 91219 63378.

Eurth Tech Tronics Company Requires (Fresher & Experienced) Marketing & Sales Executives. Qly: MBA/ Any Degree. ✆ 97034 55550.

కడపటౌన్‌లోని హిమాలయ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు క్వాలిఫైడ్ నర్సులు అనగా B.Sc మరియు GNM సిస్టర్స్ కావలెను. 9440348948.

ప్రముఖ దంతవైద్యశాలనందు పనిచేయుటకు అనుభవం కలిగిన అసిస్టెంట్లు (Female) కావలెను. 20 ఇండ్లు సెంటర్ దగ్గర, జీవకోన రోడ్డు, తిరుపతి. ✆ 95159 18311.

పీలేరు పట్టణంలోని కడపరోడ్డునందు గల A/c రెస్టారెంట్ నందు పనిచేయుటకు ఇండియన్, చైనీస్, తందూరి, సౌత్ ఇండియన్ చెఫ్, వెయిటర్, వెయిటర్స్ క్లీనర్స్ కావలెను. Cont: 79951 75440, 80740 82867.

తుడా ఛైర్మన్ కారును అడ్డుకున్న పోలీసులు

☛ నిరసన వ్యక్తం చేసిన నరసింహ

☛ సర్దిచెప్పి తీసుకెళ్లిన జిల్లా అధ్యక్షుడు నాని

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: తుడా ఛైర్మన్ నరసింహయాదవ్ కారు లోపలికి వెళ్లకుండా శ్రీ పద్మావతి అతిథిగృహం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. అతిథిగృహంలో బస చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు శనివారం ఉదయం తిరుపతి సహా జిల్లా నాయకులు తరలివచ్చారు. తుడా ఛైర్మన్ నరసింహయాదవ్ ఉదయం ఎనిమిది గంటలకు తన వాహనంలో అక్కడకు వచ్చారు. కారుతో సహా లోపలకు వెళ్లడం కుదరదంటూ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహించిన నరసింహయాదవ్.. తన కారును కూడా లోపలకు పంపకపోతే ఎలా.. శుక్రవారం రాత్రి సైతం సీఎం కాన్వాయ్‌లో ఉన్న తనకారును పక్కకు పంపేశారు.. ఇప్పుడు ఏకంగా తాను కారులోనే ఉన్నా ఇలా అడ్డుకోవడం సరికాదంటూ అసహనం వ్యక్తం చేశారు. కావాలనే ఇలా చేస్తున్నారని.. ప్రోటోకాల్ పాటించకుంటే ఎలా అంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎవరి వాహనాలు పంపాలి.. ఎవరివి పంపరాదనే విషయం తెలీకుండా పనిచేస్తున్నారా. .ముఖ్యమంత్రి వద్దనే తేల్చుకుంటా అంటూ ఆగ్రహించి అతిథిగృహం వెలుపలే నిల్చుండిపోయారు. సీఎం కాన్వాయ్ బయల్దేరే సమయం కావడంతో వాహనాన్ని నిలిపివేశామే తప్ప ఇంకే ఉద్దేశాలు లేవని పోలీసులు సర్దిచెప్పారు. విషయం తెలుసుకున్న తెదేపా జిల్లా అధ్యక్షులు పులివర్తి నాని హుటాహుటిన అక్కడకు వచ్చి నరసింహయాదవ్‌తో మాట్లాడారు. తాను లోపలకు వచ్చేదిలేదని. . ఇక్కడే ఉండి సీఎంకు అభివాదం తెలియజేస్తానని పట్టుబట్టిన ఆయన్ను ఎట్టకేలకు నాని సర్దిచెప్పి వాహనంతో సహా లోపలకు తీసుకెళ్లారు. విషయాన్ని అర్బన్ ఎస్పీ మహంతి దృష్టికి తీసుకెళ్లగా తాను పరిశీలిస్తానని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన నరసింహయాదవ్ ఆయన వెంట వీడ్కోలు పలికేందుకు రేణిగుంట విమానాశ్రయానికి వెళ్లారు.



లోపలకు అనుమతించకపోవడంతో శ్రీ పద్మావతి అతిథిగృహం గేటు వెలుపలే నిల్చున్న తుడా ఛైర్మన్



నరసింహయాదవ్‌తో మాట్లాడుతున్న జిల్లా తెదేపా అధ్యక్షులు నాని

త్వరలో అందుబాటులోకి హెలీ టూరిజం: ఈడీ జయప్రకాష్

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: తిరుపతికి దేశవిదేశాల నుంచి తరలివచ్చే పర్యటకుల కోసం త్వరలో హెలీ టూరిజం అందుబాటులోకి రానున్నదని రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడీ) జయప్రకాష్ తెలిపారు. శనివారం తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో ఈడీగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. తిరుపతిలో పర్యాటకులకు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక దృష్టి సారించామన్నారు. హెలీ టూరిజంలో భాగంగా శ్రీనివాసంలో స్థల పరిశీలన పూర్తి చేశామన్నారు. శ్రీనివాసంలో హెలీ ప్యాడ్‌లు నిర్మించనున్నామన్నారు. మరో వారం రోజుల్లో హెలీ టూరిజం అందుబాటులోకి రానున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ స్వదేశ్ దర్శన్ పథకం కింద నిధులు రూ.230 కోట్లు నిధులు మంజూరయ్యాయని.. సదరు నిధులతో అభివృద్ధి పనులు చేపడతామని ఆయన స్పష్టీకరించారు.



మాట్లాడుతున్న ఈడీ జయప్రకాష్

గ్రూప్- 1 పరీక్షకు 65శాతం హాజరు

చిత్తూరు(జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : ఏపీపీఎస్సీ అధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్-1 ప్రధాన పరీక్షల్లో భాగంగా శనివారం పేపరు-2 పరీక్ష ప్రశాంతంగా జరిగింది. తిరుపతిలోని రెండు పరీక్షా కేంద్రాల్లో జరిగిన ఈ పరీక్షలకు 65.36 శాతం హాజరు నమోదైంది. తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల కేంద్రంలో 400 మందికి అభ్యర్థులకు 276 మంది హాజరు అయ్యారు. 124 మంది గైర్హాజరయ్యారు. శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో 431 మంది అభ్యర్థులకు 266 మంది హాజరయ్యారు. 165 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలు జరుగుతున్న తీరును పరీక్షల సమన్వయ కర్త, డీఆర్వో రజియా బేగం పరిశీలించారు. మిగిలిన నాలుగు పేపర్లు ఈనెల 21, 23, 26, 28వ తేదీల్లో జరగనున్నాయి.



తిరుపతిలోని పరీక్షకేంద్రం పరిశీలిస్తున్న డీఆర్వో రజియా బేగం

జనరల్ స్టడీస్
భారతదేశ చరిత్ర

ప్రతిభ

భారత జాతీయోద్యమం

1. భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?
1) అకడెమిక్ అసోసియేషన్
2) బెంగాల్ భూస్వాముల సంఘం
3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం
4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

2. అకడెమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) హెన్రీ డిరోజియో 2) చార్లెస్ డికెన్స్
3) థియోడర్ డికెన్స్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

3. కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జత చేయండి.
I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ A) 1870
II) బొంబాయి అసోసియేషన్ B) 1853
III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్ C) 1852
IV) పూనా సార్వజనిక సభ D) 1851
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-C, II-B, III-D, IV-A
4) I-D, II-C, III-B, IV-A

4. లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) దాదాభాయ్ నౌరోజీ
3) ఎం.జి. రనడే 4) విలియం వెడ్డర్‌బర్న్

5. 1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?
1) జి.వి. జోషి 2) ఆనందమోహన్ బోస్
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కె.టి. తెలాంగ్

6. 1884 లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?
1) సుబ్రహ్మణ్య అయ్యర్ 2) సుబ్రహ్మణ్య భారతి
3) వాంఛి అయ్యర్ 4) గాజుల లక్ష్మీనరసు

7. ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) స్వామి దయానంద
3) స్వామి వివేకానంద 4) దాదాభాయ్ నౌరోజీ

8. 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) క్రిస్టోదాస్ పాల్ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) థాంప్సన్ గారట్

9. 1883 లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) గోపాలకృష్ణ గోఖలే
3) సురేంద్రనాథ్ బెనర్జీ 4) పండిత అయోధ్యనాథ్

10. భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?
1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

11. తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య?
1) 76 2) 78 3) 72 4) 79

12. భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యు.సి. బెనర్జీ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) విలియం వెడ్డర్‌బర్న్

13. కింది అంశాలను జతపరచండి.
I) జార్జి యూలె A) మద్రాస్
II) బద్రుద్దీన్ త్యాబ్జీ B) అలహాబాద్
III) సరోజినీ నాయుడు C) నాగపూర్
IV) పి. ఆనందాచార్యులు D) కాన్పూర్
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-B, II-A, III-C, IV-D
4) I-D, II-B, III-A, IV-C

✪ వందేమాతర ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?
ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.
బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.
సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.
డి) పి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.
1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి 4) అన్నీ సరైనవి **జవాబు: 3**

'దేశ భక్తుల్లో రాజు'గా పేరుగాంచింది...?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

14. 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?
1) విలియం వెడ్డర్‌బర్న్ 2) జార్జి యూలె
3) దాదాభాయ్ నౌరోజీ 4) చార్లెస్ బ్రాడ్‌లా

15. 1924 లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?
1) వార్ధా 2) గయ 3) కలకత్తా 4) బెల్గాం

16. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?
1) గాంధీజీ 2) నెహ్రూ
3) జె.బి. కృపలానీ
4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

17. మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?
1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు రాళ్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

18. బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్
3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

19. వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

20. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యు.సి. బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

21. బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?
1) సెంట్రల్ ప్రావిన్సిస్ 2) సెంట్రల్ ప్రిన్స్‌బరి
3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

22. 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?
1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద
3) దాదాభాయ్ నౌరోజీ
4) స్వామి దయానంద సరస్వతి

23. 1892 భారత కౌన్సిళ్ల చట్టాన్ని 'బిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

24. 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

25. మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?
1) నానా ఫడ్నవీస్ 2) తిలక్
3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

26. రాజద్రోహ నేరంపై అరెస్ట్ అయిన తొలి భారతీయుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్



27. 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్
3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

28. గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?
1) గాంధీజీ 2) తిలక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. ఫణిక్కర్

29. 1905 లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?
1) ఇటలీ అబిసీనియా చేతిలో ఓడిపోవడం
2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం
3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం
4) 1905 లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

30. 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?
1) ఫిరోజ్ షా మెహతా 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) దాదాభాయ్ నౌరోజీ

31. 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) బిపిన్ చంద్రపాల్ 4) భగత్‌సింగ్

32. అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బాలగంగాధర తిలక్
3) బిపిన్ చంద్రపాల్ 4) దర్శి చెంచయ్య

33. 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?
1) బిపిన్ చంద్రపాల్ 2) అరవిందో ఘోష్
3) బాలగంగాధర తిలక్ 4) ఎవరూ కాదు

34. వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) శిశిర్‌కుమార్ ఘోష్

35. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) గోఖలే
3) లాలాలజపతిరాయ్ 4) సుభాష్ చంద్రబోస్

36. మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బిపిన్ చంద్రపాల్
3) తిలక్ 4) లాలా హరదయాళ్

37. 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) ఆంధ్ర కేసరి 2) పంజాబ్ కేసరి
3) మైసూర్ పులి 4) లోకమాన్య

38. సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921 లో స్థాపించిన నాయకుడు ఎవరు?
1) మదన్ మోహన్ మాలవీయ
2) లాలాలజపతిరాయ్
3) అరవిందో ఘోష్ 4) గోపాలకృష్ణ గోఖలే

39. న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?
1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్
3) అరవిందో ఘోష్ 4) అంబేడ్కర్

40. పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

41. వందేమాతర ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?
1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

42. ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?
1) తిలక్ 2) అరవిందుడు
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

43. వందేమాతర ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?
1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

44. ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?
1) 1905 అక్టోబరు 6 2) 1905 అక్టోబరు 16
3) 1919 ఏప్రిల్ 6 4) 1909 ఏప్రిల్ 16

45. భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1853 2) 1883 3) 1886 4) 1892

46. భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?
1) ఇండియన్ యూనియన్
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ నేషనల్ యూనియన్
4) ఇండియన్ నేషనల్ లీగ్

47. 1909 నాటి ఆలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?
1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్ బహదూర్ సప్రూ

48. ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?
1) అరవిందుడు 2) రవీంద్రుడు
3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

49. ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతర ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?
1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ
3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

50. 1905 జులై 19 న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
1) 1905 అక్టోబరు 16 2) 1906 అక్టోబరు 16
3) 1905 ఏప్రిల్ 6 4) 1906 ఏప్రిల్ 6

51. 1905 లో బెనారస్‌లో జరిగిన మొట్టమొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) ఎన్.ఎం. లోఖాండే
3) రమేష్‌చంద్ర దత్ 4) దాదాభాయ్ నౌరోజీ

జవాబులు

1-2	10-2	19-2	28-2	37-2	46-3
2-1	11-3	20-3	29-4	38-2	47-1
3-4	12-3	21-2	30-2	39-2	48-1
4-2	13-2	22-3	31-1	40-3	49-3
5-2	14-3	23-4	32-1	41-2	50-1
6-1	15-4	24-1	33-3	42-4	51-3.
7-3	16-3	25-4	34-3	43-3	
8-4	17-4	26-1	35-1	44-2	
9-3	18-1	27-1	36-1	45-3	

- Reddi Guruswamy

Q: Sir, I want to improve myself in good English. Please tell me the essay writing skill (is there any tricks).

A: First, plan your essay. That is, write down all the points you wish to include in your essay. Look at all the points carefully. If you find two or more points of the same kind, put them all together at one place, and renumber all the points. Then prepare a rough copy of the essay you want.

★ **Remember:** It should begin with an introduction of the topic. Suppose you are writing an essay on 'Corruption in India'. You begin with the definition of corruption, write how many forms of corruption can be there. In the next paragraph, explain each form of corruption. Then in the next para, write about the type of corruption that is most prevalent in India. In each paragraph, give specific examples of corruption of each type in India. Discuss them thoroughly. Then in the next paragraph, suggest the ways and means of eradicating corruption in India. Mention further, how long it will take to root out corruption in India. The last para is the concluding para, where you summarize the points you have discussed in detail. This is how you go about writing an essay. It, however, needs a lot of practice.

Pillalamarri Ashok

Q: Sir, where should we use "due to, owing to, because of"?

A: In the present-day English, you can use all of them anywhere you like, including at the beginning of a sentence.

Eg: Due to heavy rain, the college has been closed = Owing to heavy rain the college has been closed = Because of heavy rain, the college has been closed.

SPOKEN ENGLISH 954

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net



Writer
- M. Suresan

I would rather die than...



- T. Parshuram, Karimnagar

Q: Sir, kindly explain about would and over. I can't understand both of them how to use.

A: Please note that explain is not followed by about. It is just 'explain'.

Uses of would:

1) In indirect speech, mostly would is used as the past form of will.
   Eg: He said, 'I will come'. Indirect speech: He said that he would come.
2) 'Would' in the question form expresses a formal and polite request (విన్నపం).
   Eg: Would you lend me your pen please?
3) 'Would' is sometimes used with the meaning of wish (కోరిక).
   Eg: I would he were here now. (= I wish he were....).
4) 'Would' sometimes expresses a preference (ఒకదానికంటే ఇంకొకదాన్ని ఎక్కువ ఇష్టపడటం).
   Eg: I would rather die than tell a lie.
5) 'Would' is used for unreal situations (ప్రస్తుతం అసాధ్యమైనవి).
   Eg: I would like to visit America. (not possible right now).
6) It expresses an improbable (ఇప్పుడు జరగని) condition:
   Eg: If he came here now, I would be happy. (No chance of his coming here now, and no chance of my feeling happy)
7) 'Would' with 'not' means refusal to do something.
   Eg: I would never do that in my life (ఎప్పటికీ చేయను).

- Sanjeev Naddunuri

Q: Sir please say in English - వాళ్లు మా అందరినీ ఔట్ చేశారు.

A: They got / had all of us out.

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..
www.eenadupratibha.net

- Eswar

Q: Sir can we use 'as' after words like elected, considered, called and, appointed?
Ex: Eswar was appointed as CEO.

A: Usually 'as' is not used after, appoint, call, consider, elect and promote. However, nowadays, as is being used after 'appoint, elect and promote'. Strictly speaking it is wrong. The proper sentence is, 'Eswar was appointed CEO'.

Q: Sir can we use gerund after verbs like enjoy, admit, deny, stop, appreciate, regret, avoid and consider?

A: Enjoy, admit, deny and stop - these verbs are usually followed by either a noun or an '-ing' form (gerund).
Eg: I enjoyed the trip (noun).

★ I enjoyed spending (gerund) time with my friend. So is the case with admit, deny and stop.

Eg: a) He admitted his mistake (noun) / He admitted committing (gerund) the crime.
b) He denied participation (noun) in the party. He denied participating (gerund) in the crime. Sometimes 'deny' is followed by a clause beginning with 'that'.
Eg: He denied that he had stolen the book.
c) He has stopped his morning walks (noun). He has stopped taking (gerund) walking in the mornings.



★ Same is the case with appreciate, regret, avoid, and consider.

- Ashok Pyarasani

Q: Sir, why don't we use " to" in this sentence I am going to home?

A: That is a matter of usage (వాడుక). Usage is more powerful than grammar. Not using 'to' before home is a matter of usage.

Should conveys an...

- Madhusudhan, Chintalapudi

Q: Sir, please let me know the difference between similar and identical. How to use them?

A: If two or more things resemble one another in shape, and not necessarily in size, they are similar. Identical means being similar and of the same size exactly. If a child is similar to either of its parents, it resembles them, but they may not be the same size. Identical means that they are the same appearance, and the same size.

Q: Sir, please explain the following
1) How to use should and could?
2) What is the difference between urge and ask?

A: 1) Should is used i) as the future from the past (direct speech 'shall' becomes 'should' in indirect speech, sometimes would), especially in indirect speech, ii) it conveys an order/ duty/ necessity.

Eg: a) You should do it immediately (Order).
b) I should be at office by 10 (Duty).
c) I should be at the station by 10, or I will miss the train (Necessity).
d) It conveys probability too. **Eg:** He should be knowing about it (probably he knows about it).

✪ ***COULD*** is i) the past form of can. It means being able to do something in the past.
Eg: He could help me (He had the ability to help me. (But he might or might not have helped me).
Eg: I thought that he could help me.
ii) It is used in indirect speech too, in place of can.
Eg: He said, 'I think he can help her'. **Indirect speech:** He said that he could help her.
iii) 'Could' expresses for probability.
Eg: He could be dangerous (= it is probable that he will cause danger).
iv) 'Could' in the question form expresses the politest form of request.
Eg: Could you please help me?

2) Urge = Ask very strongly. 'Urge' means encourage too. 'Ask' means simply telling somebody to do something.


Vocabulary

1. Appropriate = proper/ suitable (సరైన).
Eg: The title is appropriate for the movie
✪ Appropriate X Improper/ inappropriate (అనుచితమైన).
Eg: His behaviour at the dinner was very inappropriate.

2. Discriminate = a) recognize the difference between (తేడా కనిపెట్టడం).
Eg: Pets can discriminate between their owners and others.
b) Treat people unjustly on the basis of their religion, sex etc. (మతం, లింగ భేదం లాంటి అంశాలను బట్టి వివక్ష చూపించడం).
Eg: Present employment policies still discriminate against women.
✪ Discriminate X Impartiality/ justice. (నిష్పక్షపాతం/ న్యాయం)

3. Tenant = A person who takes land on lease or a house for rent (కౌలుదారుడు/ అద్దెకున్నవాళ్లు).
Eg: The tenant of the house is refusing to vacate the house.
✪ Tenant X Landlord / owner. (భూస్వామి/ సొంతదారు)

4. Sensible = Wise. (తెలివైన)



Eg: Her decision not to marry him is a sensible one.
✪ Sensible X Foolish.
Eg: His decision to give up the job is foolish.

5. Prestigious = Causing respect and admiration / having high status (ప్రతిష్ఠాత్మకమైన)
Eg: My friend holds a prestigious post in the government.
✪ Prestigious X insignificant (ప్రాముఖ్యం లేని, / modesty (నిరాడంబరత/ తక్కువైన).
Eg: His earnings are insignificant.

సాధనలేకుండా విజయాన్ని కోరుకోవడం, ఎండమావిలో నీటికై ఆశించడమే
– గాంధీజీ

హాయ్! బుజ్జీ!!

జతను పట్టుకోండి

ఇక్కడున్న తెలుగు పదాల జంట పదాల్ని గడుల్లో రాయగలరా?

1. ఇరుగూ
2. తాడో
3. చదువూ
4. ఊరూ
5. అందం
6. చీకూ

- ఎ. శోభాదేవి, హైదరాబాద్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Prison = చెరసాల ● ఆది = మొదలు

నవ్వుల జల్లులు!

టీచర్: రవీ! ఒక నోట్‌బుక్‌లో చేతి రాత బాగుంది. మరో దాంట్లో అక్షరాలన్నీ అర్థం కాకుండా ఉన్నాయేం?

రవి: మా అన్న కన్నా మా అక్క బాగా రాస్తుంది టీచర్!

- పి.వి.రమణకుమార్, చిలకలూరి పేట

బిట్టు: నాకు వంద రూపాయలు దొరికాయోచ్...

చింటు: ఆ వంద నాదే...

బిట్టు: నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు...

చింటు: అవునా! నా నోటు కింద పడినప్పుడు రెండు ముక్కలై ఉంటుందిరా!

- బి.రామారావు, నిజామాబాద్

అక్షరాలా బొమ్మ



చిలిపి ప్రశ్న

బస్సులో టిక్కెట్టు లేకుండా ప్రయాణించేదెవరు?

- వాడపర్తి, నవచరణ్ రాయుడు, గొల్లలవలస

ఏమిటిది?



పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

ఇటలీ



పిజ్జాలంటే మనకెంతో ఇష్టం కదా! మరి పిజ్జాలు ఎక్కడ పుట్టాయో తెలుసా? ఇటలీలో. అంతేకాదు ఇటలీలో మరెన్నో ప్రత్యేకతలున్నాయి. అవేంటో చదివేద్దాం రండి!

దేశం: ఇటలీ
రాజధాని: రోమ్
జనాభా: 6,05,99,936
విస్తీర్ణం: 3,01,338 చదరపు కిలోమీటర్లు
భాష: ఇటాలియన్
కరెన్సీ: యూరో

అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలూ!

విదేశం... విశేషం!



■ ఇటలీ... ఐరోపాలోని ఓ ప్రముఖ దేశం. మధ్యధరా సముద్రపు మధ్యభాగంలో ఉంటుందిది. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, స్లొవేనియా, సాన్ మారినో, వాటికన్ సిటీ దేశాల సరిహద్దుల్ని పంచుకుంటుందీ దేశం.

■ ఇటలీ అనేపేరు ఇటాలియా నుంచి వచ్చింది. దీనర్థం 'పశువుల నేల'.

జెండా: ఆకుపచ్చ రంగు దేశంలోని మైదానాలకు, పర్వతాలకు గుర్తు. తెలుపు ఆల్ఫ్ పర్వతాలపై ఉన్న పొగ మంచుకూ ఎరుపు రంగు ఇటాలియన్ స్వాతంత్ర్య పోరాటాలకు సూచికలు.









■ రోమ్, నప్లెస్, మిలాన్ ఈ దేశంలోని అందమైన నగరాలు. పీసా, వెనిస్ అందమైన నగరాలకు పెట్టింది పేరు. ఇక్కడి 'లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' గొప్ప పర్యాటక ప్రాంతం.

■ ఈ దేశ రాజధాని రోమ్ నగరాన్ని క్రీస్తు పూర్వం 753లో కనుగొన్నారు.

■ దీనికి 'బెల్ పెసె' అని పేరు. దీనర్థం అందమైన దేశం.

■ ఇటలీ మొత్తంలో మూడు వేలకుపైగా మ్యూజియాలుంటాయి.

■ ఇక్కడ ఎలివేటర్ల సంఖ్య చాలా ఎక్కువ. అందుకే అత్యధికంగా ఎలివేటర్లు ఉన్న దేశంగా గిన్నిస్ రికార్డు ఉంది.

■ ప్రపంచం మొత్తంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల సంఖ్య ఇక్కడే ఎక్కువ.

■ ఈ దేశంలో 17 సంఖ్యను దురదృష్ట సంఖ్యగా భావిస్తారు. అందుకే హోటళ్లలో, పెద్ద భవంతుల్లో ఈ నెంబరు కనిపించదు.

■ వెనిస్‌లో దాదాపు 400 పాదచారుల వంతెనలున్నాయి.

■ ప్రపంచంలోనే పురాతనమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన రోమ్ విశ్వవిద్యాలయాన్ని 1303లో ఏర్పాటు చేశారు.

■ మనకు జ్వరం వచ్చినప్పుడు పరీక్షించే 'థర్మామీటర్' తెలుసుగా. ఆ పరికరాన్ని కనిపెట్టింది ఈ దేశానికి చెందినవారే. దీంతో పాటు పియానో, వయొలిన్, టెలిఫోన్ వంటివీ కనిపెట్టారు.

■ పర్యాటకులు ఎక్కువగా సందర్శించే దేశాల్లో ఇటలీ అయిదో దేశం. ఏటా అయిదు కోట్ల మంది సందర్శిస్తారు.

■ ఇక్కడి 'లాట్స్‌చ్‌బెర్గ్ బెసె టన్నెల్' ప్రపంచంలోనే పొడవైన సొరంగాల్లో ఒకటి. స్విట్జర్లాండ్, ఇటలీలను కలుపుతూ ఉంటుంది. దీని నిర్మాణానికే దాదాపు 17 ఏళ్ల సమయం పట్టిందట.


■ దేశం మొత్తంలో ఐదు భాగాల్లో నాలుగో వంతు పర్వతాలే ఉంటాయి. ప్రఖ్యాత ఆల్ప్ పర్వత శ్రేణి ఆస్ట్రియా నుంచి ఇటలీ మీదుగా వ్యాపించి ఉంది.

మేధావుల మెదడు పెద్దదా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సామాన్యులకన్నా మేధావుల మెదడు బరువుగా ఉంటుందా?

- సీఏ పద్మనాభరావు, విజయనగరం



జవాబు: మెదడు బరువు, పరిమాణం మాత్రమే మేధావులవడానికి కారణమని చెప్పలేం. దీని పరిమాణం ఎక్కువగా ఉన్న డాల్ఫిన్లు, తిమింగలాలు చాలా తెలివిగలవి. కాని మెదడు పరిమాణం తక్కువగా ఉండే కాకులూ తెలివైనవే. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావుల మెదడు పరిమాణాన్ని కొలిచారు. కాని వారి మెదడు పరిమాణం, బరువుకు; వారి తెలివికి ఎలాంటి సంబంధం కనిపించలేదు. ఒక అధ్యయనంలో ఐన్‌స్టీన్ మెదడులో మామూలుగా ఉండాల్సిన వాటికన్నా గ్లియల్ సెల్స్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మెదడులో నాడీ కణాలకన్నా ఈ గ్లియల్ సెల్స్ 90శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలు ఒక వ్యక్తి మేధాసంపత్తికి, ఊహా శక్తికి మూలాలు. ఇవి నాడీకణాలకు ఆధారంగా ఉంటాయి. వాటికి రక్షణ కల్పిస్తాయి. మరికొన్ని అధ్యయనాల వల్ల తెలిసిందేమంటే మేధావులకు నాడీ సంబంధ అనుసంధానాలు చాలా పొడవుగా, మెదడులోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చాలా దూరంలో కలిపి ఉంటాయి. కానీ మెదడుకు సంబంధించిన ఏ ఒక్క ధర్మం వల్లనో వారు తెలివైనవారయ్యారన్న విషయం ఇంత వరకు తేలలేదు. నిరంతర కృషి, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వం కూడా ఒక వ్యక్తి యొక్క మేధా సంపత్తిని నిర్ధరిస్తాయి. వాటి కోసం బరువైన పెద్ద మెదడు ఉండాల్సిన అవసరం లేదు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబులు: **జతను పట్టుకోండి:** 1. పొరుగూ 2. పేడో 3. సంధ్యా 4. వాడా 5. చందం 6. చింతా **ఏమిటిది:** Back door **చిలిపిప్రశ్న:** డ్రైవరు, కండక్టరు!

శతాధిక వృద్ధుడు కన్నుమూత

గంగవరం, న్యూస్‌టుడే: చిత్తూరు జిల్లా గంగవరం మండల పరిధిలోని కీలపట్ల పంచాయతీ కేంద్రంలో శతాధిక వృద్ధుడు రౌతు వెంకటప్ప శనివారం కన్నుమూశారు. ఆయనకు దాదాపు 120 ఏళ్లు ఉంటాయని కుటుంబసభ్యులు చెబుతున్నారు. ఎటువంటి ఒడుదొడుకులు లేకుండా వందేళ్లకు పైగా జీవించి సాధారణ మరణం పొందినట్లు చెప్పారు. ఆధార్ కార్డులో మాత్రం ఆయన వయస్సును 98 ఏళ్లుగా నమోదు చేశారు. ఆయనకు ఒక కుమారుడు, తొమ్మిది మంది కుమార్తెలు ఉన్నారు. తన తర్వాత నాలుగు తరాలను చూసిన ఆయన దాదాపు 150 మంది కుటుంబ సభ్యులను కలిగి ఉన్నట్లు బంధువులు చెబుతున్నారు. సమాజంలో చోటు చేసుకుంటున్న మార్పులు, ఆహారపు అలవాట్లు ఆయన జీవితాన్ని మార్చలేకపోయాయని, తొలి నుంచి పాత పద్ధతులనే అవలంబించడం వలన నూరేళ్లకు పైగా జీవించారని కుటుంబసభ్యులు చెబుతున్నారు. మూడు పూటల రాగి ముద్ద, గడ్డపెరుగుతో కలిపిన రాగి గంజి, ఆకుకూరలు ఎక్కువగా తీసుకునేవారని చెప్పారు. గత 20 ఏళ్లలో అనారోగ్యంతో ఆసుపత్రిని సందర్శించిన సందర్భం లేదని, ఏ సమస్య వచ్చినా ఆకు పసర్లతో నయం చేసుకునేవారని చెప్పారు. ఎవరిపై ఆధాపడకుండా రోజూ తన పనిని తానే చక్కగా చేసుకునేవారని, తగిన వ్యాయామం కూడా ఆయన సుఖమయ జీవితానికి దోహదపడినట్లు కుటుంబసభ్యులు, గ్రామస్థులు చెబుతున్నారు. ఈ శతాధిక వృద్ధుడి అంతిమ దర్శనానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్దఎత్తున ప్రజలు తరలి వచ్చారు. మండల తెదేపా అధ్యక్షుడు ప్రసాద్ నాయుడు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వెంకట్రమణారెడ్డి, సర్పంచులు సుబ్రమణ్యం, మురళి, మొగిలిరెడ్డి తదితరులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.


రౌతు వెంకటప్ప

తెల్ల కిరోసిన్ అమ్మకానికి కేంద్రం అనుమతి

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే : గత కొన్నేళ్లుగా పూర్తిగా నిషేదించబడిన తెల్ల కిరోసిన్ అమ్మకానికి అనుమతిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెల్లకిరోసిన్ అమ్మకాలకు ఆసక్తి కలిగిన కిరోసిన్ హోల్‌సేల్ డీలర్లు జిల్లా సంయుక్త పాలనాధికారికి దరఖాస్తు చేసుకోవాలి. హోల్‌సేల్ డీలర్లకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో కేంద్రం తెల్ల కిరోసిన్ విక్రయాలకు వెసులుబాటు కల్పించింది. చిత్తూరు జిల్లాలో 18 మంది కిరోసిన్ హోల్‌సేల్ డీలర్లు ఉన్నారు. పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో తెల్లరేషన్ కార్డుదారులందరికి కిరోసిన్ పంపిణీ జరిగేది. ప్రతి నెల సుమారు 10.27 లక్షల లీటర్ల కిరోసిన్‌ను కార్డుదారులకు పంపిణీ చేసే కిరోసిన్‌ను హోల్‌సేల్ డీలర్లు ఆయిల్ కంపెనీల నుంచి చౌక ధరల దుకాణాలకు సరఫరా చేసేవారు. నీలి కిరోసిన్ సరఫరా చేస్తుండడంతో ప్రభుత్వం 20 ఏళ్ల క్రితమే తెల్లకిరోసిన్‌ను పూర్తిగా నిషేదించింది. ఈ కారణంగా తెల్ల కిరోసిన్ ఎక్కడ అందుబాటులో ఉండేది కాదు. తాజాగా తెల్ల కిరోసిన్ విక్రయాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇదివరకే కిరోసిన్ హోల్‌సేల్ డీలర్లు తెల్లకిరోసిన్ అమ్మకాల కోసం జేసీకి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. జేసీ అమ్మకాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ నంబరుతో కూడిన ధృవీకరణ పత్రాన్ని అందచేస్తారు. రిజిస్ట్రేషన్ నంబరు ఆధారంగా ఆయిల్ కంపెనీలు డీలర్లకు కిరోసిన్ సరఫరా చేస్తాయి. ఆయిల్ కంపెనీలు నిర్ణయించిన ధరకే తెల్ల కిరోసిన్‌ను డీలర్లు అమ్మకాలు చేపట్టాల్సి ఉంటుంది. అమ్మకాలు, నాణ్యత ప్రమాణాలను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు పర్యవేక్షించాల్సి ఉంటుందని ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది. తెల్ల కిరోసిన్ అమ్మకాలకు ఆసక్తి కలిగిన హోల్‌సేల్ డీలర్లు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా పౌరసరఫరా శాఖ అధికారిణి చాముండేశ్వరి శనివారం తెలిపారు.

నేడు కుప్పానికి ఉపసభాపతి

చిత్తూరు(జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : శాసన సభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆదివారం కుప్పంలో పర్యటించనున్నట్లు జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఆదివారం మధ్యాహ్నం విజయవాడ నుంచి బెంగళూరు చేరుకొని అక్కడినుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి సాయంత్రం 6.30 గంటలకు కుప్పంకు చేరుకుంటారు. రాత్రికి కుప్పంలోనే బస చేస్తారు. 21న ఉదయం 10 గంటలకు ద్రవిడ విశ్వవిద్యాలయంలో జరిగే పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 3 గంటలకు బయలుదేరి రోడ్డు మార్గంలో బెంగళూరు చేరుకొని అక్కడ నుంచి విజయవాడకు వెళతారు.

THE EENADU WAY CLASSIFIEDS



A Special feature on
ఆరోగ్యమే మహాభాగ్యం

మోడల్ డయాగ్నోస్టిక్ సెంటర్: అత్యాధునిక ల్యాబొరేటరీలో అన్ని రకములైన రక్త పరీక్షలు మరియు హార్మోన్ల పరీక్షలు, డిజిటల్ ఎక్స్‌రే, ఇ.సి.జి., పి.యఫ్.టి., స్కానింగ్, వీడియో ఎండోస్కోపి, డయాబెటిక్ ఫుట్ పరీక్షలు కలవు. D.No. 10-25-S3-129, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 96661 38962.

డా॥ పి.కృష్ణప్రశాంతి, M.D., సీనియర్ ఫిజీషియన్. షుగర్, థైరాయిడ్, బి.పి., గుండె, ఊపిరితిత్తులు, నరములు, కీళ్ళు, లివరు, కాళ్లవాపులు, మొ॥ వ్యాధులకు చికిత్స చేయబడును. హర్షిత హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877- 2251116, 2255357, 98491 84990.

CHEST PHYISICIAN

డా॥ తిరుమల, M.D. (చెస్ట్). శ్రీ జగన్నాథ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్. శ్వాసకోశ వ్యాధుల నిపుణులు. 10-13-499, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877- 2220196.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D. (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, #18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), K.T.రోడ్డు, తిరుపతి. ✆ 0877 2223070, 80999 37397.

సాల్ట్‌థెరపి, చిత్తూరు 5-7 PM. అద్భుత చికిత్స ఆస్మా, చర్మవ్యాధులు (సోరియాసిస్), దీర్ఘకాలపడిశము, దగ్గు, తలనొప్పి, సైనసైటిస్, కీళ్ళనొప్పులు, ఒత్తిడి, గురకను నయం చేస్తుంది. ✆ 98490 27171.

S.V. కంప్యూటరైజ్డ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. డా॥ ఎస్.సుబ్బారావు, M.D. Chest శ్వాసకోశ వ్యాధుల నిపుణులు- వీడియో బ్రాంకోస్కోపి Sleep Study (గురకవ్యాధి), RICU 24 గంటలు అత్యవసర కేసులు చూడబడును. రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. ✆ 0877-2254208, Cell: 94414 86168.

CARDIOLOGY

COUNSELING

డిప్రెషన్, కోపం, భయం, ఒత్తిడి, ప్రతికూల ఆలోచన, టీనేజ్, విద్య, కుటుంబ సమస్యలకు కౌన్సిలింగ్. చల్లా లత, సైకాలజిస్ట్, తిరుపతి. ✆ 78930 68754.

ENT

డా॥ కలికిరి అశోక్‌రెడ్డి, M.S. (ENT): చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణులు. శ్రీ సురక్ష హాస్పిటల్, 490 'ఎ', రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. సంప్ర: ✆ 91602 38669.

EYE

సప్తగిరి ఐ కేర్ సెంటర్, 746-F, తిరుమల బైపాస్ రోడ్, తిరుపతి. డా॥ పి.ఎ.ఎస్.చలపతిరెడ్డి, M.S. (Opth), కంటి వైద్య నిపుణులచే కంటిపరీక్షల ఆపరేషన్లు మరియు జర్మన్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుచున్నవారికి లాసిక్ లేజర్ చికిత్స చేయబడును. వీరు Madurai, Banglore, Chennai, ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి, హైదరాబాద్‌లలో ప్రత్యేక శిక్షణ పొందినారు. గవర్నమెంటు ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సం॥ ✆ 98490 12366, 0877-2280488. సం॥ వేళలు: సా॥ 3 to 9 P.M.

డా॥ ప్రసన్నకుమార్‌రెడ్డి, M.S. వెన్నెల సూపర్ స్పెషాలిటీ కంటి & దంత వైద్యశాల, ప్రభుత్వ ఉద్యోగులకు రీ ఇంబర్స్‌మెంట్ సౌకర్యము. అన్ని ఇన్సూరెన్స్ గలవారికి క్యాష్‌లెస్ సౌకర్యం కలదు. 502B, 1st Floor, Opp. SBI, భవానినగర్, తిరుపతి. ✆ 0877 2228266.

GASTRO ENTEROLOGY

డా॥ S. అన్వర్‌బాషా, MBBS, DNB (Gen Surg.) ఎండోస్కోపిస్ట్, ల్యాపరోస్కోపిక్ & జనరల్ సర్జన్, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ (Ex. SVIMS), ల్యాపరోస్కోపి ద్వారా అపెండిక్స్, గాల్‌బ్లాడర్ స్టోన్స్, గర్భసంచి ఆపరేషన్లు, వీడియో - ఎండోస్కోపి ద్వారా అల్సర్, అసిడిటి, గ్యాస్ ట్రబుల్, అజీర్ణము, గుండెల్లో మంట, తగ్గని కడుపునొప్పులకు పరీక్షలు/ చికిత్స, హెర్నియా, థైరాయిడ్, రొమ్ము ట్యూమర్లు, క్యాన్సర్, పైల్స్, పిస్టులా, పిజర్స్, హైడ్రోసిల్‌కు ఆపరేషన్లు, జాండిస్, లివర్ జబ్బులు, డయాబెటిక్ ఫుట్‌కేర్, M.M. Hospital, యశోదనగర్, Opp. ఆంధ్రా బ్యాంక్, కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 2255226, 85000 51279.

డా॥ ఎస్.హరినాధరెడ్డి, M.S., జనరల్ & ల్యాపరోస్కోపిక్ సర్జన్, ఎండోస్కోపిస్ట్. అన్నిరకాల కడుపునొప్పులు, అపెండిక్స్, పిత్తాశయంలో రాళ్ళకు, హెర్నియా గర్భాశయ & అండాశయ సమస్యలకు ల్యాపరోస్కోపిక్ ఆపరేషన్లు చేయబడును. రొమ్ము గడ్డలకు, థైరాయిడ్ గడ్డలకు పైల్స్ (మొలలు), ఫిస్టులా, ఫిజర్స్, వరిబీజం (హెర్నియా), హైడ్రోసిల్‌లు, వారికోస్, వీన్స్ డయాబెటిక్ ఫుట్‌లకు ఆపరేషన్లు చేయబడును. హర్షిత హాస్పిటల్, 10-25-03-109, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877-2251116, 2255357, 98491 84990.

డా॥ రమేష్, M.S. (Gen Surgery) శస్త్రచికిత్స వైద్యనిపుణులు. ల్యాపరోస్కోపిక్ సర్జన్, అపెండిసైటిస్, పిత్తాశయంలో రాళ్ల, జీర్ణకోశ వ్యాధులు, థైరాయిడ్ గడ్డలు, రొమ్ములో గడ్డలు, హైడ్రోసిల్, హెర్నియా, మొలలు, ఫిస్టులా, నరములు ఉబ్బుట, కాలేయ సంబంధిత సమస్యలు 24 గం. ఎమర్జెన్సీ సదుపాయం. K.R. హాస్పిటల్, ఓల్డ్ మెటర్నిటీ హాస్పిటల్ రోడ్, తిరుపతి. ✆ 0877- 2231999.

డా॥ గోపిక్రిష్ణారెడ్డి దండోలు M.S., P.D.C.C. (Surgical Gastroenterology) అల్సర్, జాండిస్, రక్తవాంతులు, దీర్ఘకాలిక విరోచనాలు, రక్త విరోచనాలు చూడబడును. డా॥ ఎన్.టి.ఆర్. వైద్యసేవ సౌకర్యం కలదు. సం॥ డి.బి.ఆర్. & ఎస్.కె. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, డి.బి.ఆర్. హాస్పిటల్ రోడ్డు, టి.ఎం.సి., కొర్లగుంట, తిరుపతి. ✆ 0877 2222443, 2223512, Video Gastroscopy, Colonoscopy, Laproscopic, Appendisectomy, Cholorecystectomy etc.

GOVERNMENT HEALTH SCHEME

GYNOCOLOGY

డా॥ బి.చైతన్య, M.S. (OBG) స్త్రీల వైద్యనిపుణులు. సాధారణ కాన్పులు, గర్భిణీ స్త్రీల సమస్యలు, గర్భకోశ వ్యాధులు, పిల్లలు లేనివారికి చికిత్స. 24 గం. ఎమర్జెన్సీ సదుపాయం. K.R. హాస్పిటల్, ఓల్డ్ మెటర్నిటీ హాస్పిటల్ రోడ్, తిరుపతి. ✆ 0877- 2231999.

డా॥ ఐ.ఇందిర, M.D., D.G.O. స్త్రీల వైద్య నిపుణులు: సాధారణ కాన్పులు, గర్భిణీ స్త్రీల సమస్యలు, పిల్లలు లేనివారికి ప్రత్యేక చికిత్స. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, #18-1-50, రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన, K.T.రోడ్డు, తిరుపతి. ✆ 0877 2223070, 93936 23070.

JOINT REPLACEMENT

డా॥ వి.సునందకుమార్‌రెడ్డి, M.S. Ortho గారిచే EHS, APSPDCL, ESI మరియు ఇతర CGHS సౌకర్యము గల ఉద్యోగస్తులకు, పెన్షనర్లకు, వారి కుటుంబసభ్యులకు అత్యాధునిక పరికరమును ఉపయోగిస్తూ కీళ్ళమార్పిడి ఆపరేషన్లు ఇప్పుడు నారాయణాద్రి హాస్పిటల్‌నందు ఉచితంగా చేయబడును. ✆ 77998 10108.

NEURO

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro) 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యు., పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సం॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ క్లినిక్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్, తిరుపతి. ✆ 0877 2230331, 2231599.

డా॥ మహేశ్వర్‌రెడ్డి, న్యూరోసర్జన్‌గారిచే NTR వైద్యసేవ ఆరోగ్యశ్రీ EHS సౌకర్యముగల పేషెంట్లకు తలలో, మెదడులో గడ్డలకు Brain Tumour, తలలో నీరు Hydrocephalus కు నారాయణాద్రి హాస్పిటల్, తిరుపతినందు ఉచితంగా ఆపరేషన్ చేయబడును. ✆ 90008 74270.

PAEDIATRIC

డా॥ సి.మురళి, MBBS, MD చిన్నపిల్లల వైద్యనిపుణులు, D.No.176, తీర్థకట్టవీధి, తిరుపతి. పెద్దలకు కూడా అన్ని కేసులు చూడబడును. ప్రతిరోజు రాత్రి 7 PM- 9 PM. ✆ 98851 64389.

PLASTIC SURGERY

డా॥ ఎస్.శిరీషా, M.S. (G.S.), M.Ch. (Plastic Surgery) ప్లాస్టిక్, కాస్మటిక్, బర్న్‌కి ఆపరేషన్లు చేయబడును. శిరీషా ప్లాస్టిక్ & కాస్మటిక్ సర్జరి క్లినిక్ ✆ 0877-2227444, 94902 08144.

RHEUMATALOGY

డా॥ పి.దామోదరం, MDDM (NIMS), రుమటాలజిస్ట్, కీళ్ళవాతం నిపుణులు. శుభోదయ రుమటాలజి హాస్పిటల్, Opp. SBH, రామానుజం సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. ✆ 77023 22499.

SKIN

డా॥ నీలిమ పార్లపల్లి M.D. (Derma) FDS (Mumbai), Ex. Asst. Prof. NMC (Nellore), RIMS (Kadapa), డెర్మటాలజిస్ట్ & కాస్మటాలజిస్ట్. ఈస్టటిక్స్ క్లీనిక్ - స్కిన్ హెయిర్ Laser, Un Wanted Hair, Tatto & Scars, K.K.లేఅవుట్, తిరుపతి. ✆ 0877 2220928.

THYROID

YOGA & MEDITATION

డాక్టర్‌గారిచే చిన్నపిల్లల ఎదుగుదలకు & స్కూల్స్, కాలేజీలకు, దీర్ఘకాలిక వ్యాధులకు ఇంటివద్దకు వచ్చి ఆధునిక యోగా పద్ధతిలో నేర్పించి/ నయము చేయబడును. ✆ 81424 80927.

గిరి'జలం'... భక్త'జనం'



ఇటీవల కురిసిన వర్షాలకు శేషాచలం గిరుల నుంచి వచ్చే నీరు కపిలతీర్థం వద్ద జాలువారుతూ భక్తులు, పర్యాటకులను ఆకర్షిస్తోంది. జాలువారుతున్న నీటి దృశ్యాన్ని భక్తులు తమ కెమెరాల్లో బంధిస్తూ కనిపించారు. కపిలతీర్థం జలపాతంలో భక్తులు పుణ్యస్నానాలు చేస్తున్నారు.

ఈనాడు, తిరుపతి

శ్రీవారికి ఛత్రం.. భక్తులకు విచిత్రం

తిరుమలలో శనివారం సాయంసందెవేళ చల్లటి గాలులు, చిరుజల్లులు, మేఘాల దోబూచులాటతో వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. ఆలయానికి పడమర వైపున ఆకాశంలో నీలి మేఘాలు దట్టంగా కమ్ముకున్నాయి. ఆలయంపై ఆకాశంలో ఆవిష్కృతమైన నీలి మేఘాలు యాత్రికులను విశేషంగా ఆకర్షించాయి.

న్యూస్‌టుడే, తిరుమల



పంచాయతీరాజ్ సంస్థలతో దేశాభివృద్ధి



సదస్సులో మాట్లాడుతున్న రాజ్యసభ మాజీ సభ్యుడు రామచంద్రారెడ్డి



సదస్సుకు హాజరైన వివిధ రాష్ట్రాల ప్రతినిధులు

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ సంస్థలు ఆర్థిక ప్రగతి సాధిస్తే దేశం అభివృద్ధి చెందుతుందని రాజీవ్‌గాంధీ జాతీయ యువత పురోభివృద్ధి సంస్థ సంచాలకులు ఆచార్య మదన్‌మోహన్ గోయల్ పేర్కొన్నారు. స్థానిక హోటల్ బ్లిస్ వేదికగా భారత గ్రామీణ అధ్యయనం- పరిశోధన అకాడమీ(అగ్రశ్రీ) ఆధ్వర్యంలో '25 సంవత్సరాల తదనంతరం పంచాయతీరాజ్ సంస్థల సంస్కరణలు, 73వ రాజ్యాంగ సవరణ చట్టం ముందున్న సవాళ్లు' అనే అంశంపై శనివారం జాతీయ సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆచార్య గోయల్ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్‌టీ విధానం అమలు నేపథ్యంలో పంచాయతీరాజ్ సంస్థల ఆర్థిక వనరుల కేటాయింపు అధిక ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. గ్రామస్థాయి నుంచి దేశస్థాయి వరకు వివిధ స్థాయిలో ఎంపికైన ప్రజాప్రతినిధులు సమర్థ నాయకత్వం, జవాబు దారీతనం, పారదర్శకత అంశాల్లో నైపుణ్యం సంపాదించుకున్నప్పుడే సుపరిపాలన సాధ్యమన్నారు. రాజ్యసభ మాజీ సభ్యుడు సోలిపేట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎమ్మెల్యేలు, ఎంపీలు సభ్యులుగా ఉండటంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఉత్సవ విగ్రహాల్లా ఉన్నారన్నారు. భవిష్యతులో గ్రామ పంచాయతీల బలోపేతంతోనే దేశం అభివృద్ధి సాధ్యమని చెప్పారు. కార్యక్రమంలో సాంఘిక, ఆర్థిక సంస్థ బెంగుళూరు ఆచార్యులు డాక్టర్ డి.రాజశేఖర్, ఎన్.శివన్న, దేవేంద్రబాబు, రంజిత్ సింగ్‌సోధి, కె.గిరీశన్, రంగారెడ్డి, డి.హిమాచలం, హిరణ్యకాలేష్, డాక్టర్ కులకర్ణి, నారాయణ, డాక్టర్ మంజుల, డాక్టర్ రేవాంకర్, అగ్రశ్రీ వ్యవస్థాపకులు డాక్టర్ డి.సుందరరామ్, భారతి సుందర్ పాల్గొన్నారు.

నేడు ముగింపు సమావేశం: జాతీయ సదస్సు ముగింపు సమావేశం ఆదివారం సాయంత్రం 4గంటలకు జరుగుతుందని అగ్రశ్రీ వ్యవస్థాపకులు డాక్టర్ డి.సుందరరామ్ తెలిపారు. ఇందులో భాగంగా ఏడు రంగాల్లో ఎంపికైన ప్రముఖులకు రాజీవ్‌గాంధీ జాతీయ పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ పాల్గొననున్నట్లు తెలిపారు.

సెలవు రోజుల్లోనే ఎక్కువ ప్రమాదాలు

❖ తగ్గించేందుకు చర్యలు చేపట్టాలి ❖ జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న


చిత్తూరు(జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి తగిన చర్యలు తీసకోవాలని జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా సచివాలయంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా పాలనాధికారి గత సమావేశంలో రోడ్డు భద్రతపై తీసుకున్న నిర్ణయాలు ఏ మేరకు అమలు చేశారు? రోడ్డు ప్రమాదాల పరిస్థితి ఎలా ఉందనే విషయాలపై రవాణా, పోలీసు శాఖల అధికారులతో సమీక్షించారు. అనంతరం జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ.. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా అతివేగం తగ్గించాల్సిన అంశాలపై చర్చించాలన్నారు. ఇందుకోసం ఆయా మార్గాల్లో తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ఎప్పుడు జరుగుతున్నాయని పరిశీలిస్తే సెలవు రోజుల్లో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు తేలిందన్నారు. జిల్లాలో ఇప్పటికే గుర్తించిన 258 ప్రమాదకర ప్రాంతాల్లో ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. దీనిపై చిత్తూరు, తిరుపతి అర్బన్ ఎస్పీలు రాజశేఖర్‌బాబు, అభిషేక్ మహంతిలు మాట్లాడుతూ.. జిల్లాలో ప్రమాదకరంగా గుర్తించిన ప్రాంతాల్లో ఇప్పటి వరకు 73 చోట్ల ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేశామని, మరో 165 ప్రాంతాల్లో సోలార్ బ్లింకర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో డిప్యూటీ ట్రాన్స్‌ఫోర్టు అధికారి ప్రతాప్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న. చిత్రంలో చిత్తూరు, తిరుపతి అర్బన్ ఎస్పీలు రాజశేఖర్‌బాబు, అభిషేక్ మహంతి

4 నుంచి అమ్మవారి పవిత్రోత్సవాలు

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి వార్షిక పవిత్రోత్సవాలు వచ్చే నెల 4నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నామని తితిదే తిరుపతి జేఈవో పోల భాస్కర్ తెలిపారు. తితిదే పరిపాలనా భవనంలో తితిదే న్యాయాధికారి రమణనాయుడు, ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో మునిరత్నం రెడ్డితో కలిసి ఆయన శనివారం పవిత్రోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా మూడురోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఆలయంలో ఏడాది పొడవునా పలు క్రతువుల్లో తెలిసీతెలియక జరిగిన దోషాల నివారణకు పవిత్రోత్సవాలు నిర్వహిస్తామన్నారు. సెప్టెంబరు నాలుగో తేదీన పవిత్ర ప్రతిష్ఠ, అయిదున పవిత్ర సమర్పణ, ఆరో తేదీన జరిగే పూర్ణాహుతితో కార్యక్రమం ముగిస్తుందన్నారు. ఉత్సవాల్లో పాల్గొనే భక్తులు రూ.750 చెల్లిస్తే ఇద్దరిని అనుమతిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సెప్టెంబరు మూడోతేదీ నుంచి ఆరోతేదీ వరకు ఆలయంలో జరిగే అన్ని ఆర్జిత సేవలను రద్దుచేస్తున్నట్లు చెప్పారు. పవిత్రోత్సవాల్లో భక్తులు అందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.




గోడపత్రికను ఆవిష్కరిస్తున్న జేఈవో పోలా భాస్కర్, డిప్యూటీ ఈవో మునిరత్నంరెడ్డి

బదిలీ తుది జాబితాను పరిశీలించండి

డీఈవో శామ్యూల్

చిత్తూరు(విద్య), న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియ ముగిసిన తర్వాత జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు నివేదించడానికి చర్యలు తీసుకోవాలని డీఈవో శామ్యూల్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆయన బదిలీ కౌన్సెలింగ్‌కు నియమించిన సిబ్బందితో సమావేశమయ్యారు. శనివారం సాయంత్రానికల్లా బదిలీ జాబితాలో అన్ని కేటగిరీలను పరిశీలనచేసి ఆమోదం కోసం ఉన్నతాధికారులకు పంపించాలన్నారు. పాఠశాల విద్య కమిషనర్ సంధ్యారాణి జాబితాను ఆమోదించిన వెంటనే అంతర్జాలంలో నియామక ఉత్తర్వులను అక్కడే నమోదుచేస్తారని చెప్పారు. అనంతరం స్థానచలనం పొందిన పాఠశాల సహాయకులు, సెకండరీగ్రేడు, వ్యాయామ ఉపాధ్యాయులు, భాషా పండితులు వారి నియామక పత్రాలను అంతర్జాలంలో తీసుకుని కోరుకున్న పాఠశాలలో చేరాల్సి ఉంటుందని తెలిపారు. కౌన్సెలింగ్ సమయంలో ఉపాధ్యాయుడు ఇచ్చిన ఆప్షన్ ఫాంలో రాతపూర్వకంగా ఉన్న పాఠశాలే అంతర్జాలంలో నమోదు అయ్యిందా లేదా మార్పు చెందిదా అనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు. సిబ్బంది పరిశీలించిన తర్వాత పర్యవేక్షకులు క్షుణ్ణంగా చూసి సమ్మతి తెలపాలన్నారు. డీఈవో పూల్‌లో ఉన్న ఉపాధ్యాయులను నియమించడానికి జిల్లాలో ఖాళీగా ఉన్న పాఠశాలలను గుర్తించి అక్కడికి బదిలీ చేయాలని ఆదేశించారు. పకడ్బందీగా నిర్వహించిన బదిలీల ప్రక్రియ మాదిరిగానే డీఈవో పూల్‌లో ఉన్న వారిని కొత్త పాఠశాలలో ప్రవేశించేందుకు జాబితా రూపుకల్పన చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ పర్యవేక్షకులు పురుషోత్తం, కృష్ణప్ప, సిబ్బంది పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న డీఈవో శామ్యూల్